1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
బుధవారం | జూలై 24, 2024 | www.navatelangana.com

జంగమ్మ మృతికి సంతాపం



నవతెలంగాణ -చిట్యాలటౌన్

సుంకెనపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ఆవుల జంగమ్మ (82) అకాల మరణం పట్ల సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, మండల కార్యదర్శి అర్వాలు శ్రీనివాస్, కత్తుల లింగస్వామి మంగళవారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు.పార్టీ సీనియర్ నాయకురాలుగా , ప్రజా ప్రతినిధిగా పనిచేసిన జంగమ్మ సేవలు మరువలేనివని పేర్కొన్నారు. కడవరకు తను నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.ఆమె అంత్యక్రియలు బుధవారం సుంకెనపల్లి గ్రామంలో జరుగుతాయని, పార్టీ రాష్ట్ర,జిల్లా నాయకులు హాజరై జోహార్లు అర్పిస్తారని తెలిపారు.


ప్రజా గాయకుడు జయరాజ్ ను పరామర్శించిన వీరేశం



నవతెలంగాణ- నకిరేకల్

అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రజా గాయకుడు జయరాజ్‌ను మంగళవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులు పరామర్శించారు. అనంతరం ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఇక తప్పించుకోలేరు...



యువత మత్తుకు బానిసై నేరాలకు పాల్పడుతున్నది. ఇక నుంచి గంజాయి తాగేవారు పోలీసులను తప్పించుకోలేరు.. టెస్టుకిట్లతో యువతను పరీక్షించనున్నారు. ఇప్పటికే మునుగోడు మండలంలో టెస్టుకిట్లను పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టారు. యువతను పరీక్షిస్తే గంజాయి తాగినట్టుగా నిర్ధారణ కావడంతో అన్ని పోలీసు స్టేషన్లలో ఈ కిట్లను అందుబాటులోకి తేనున్నారు.

- పల్లెల్లో పరుగులు తీస్తున్న గంజాయి
- మత్తుకు బానిసై నేరాలకు పాల్పడుతున్న వైనం
- ఇక నుంచి గంజాయి తాగేవారు పోలీసుల నుంచి తప్పించుకోలేరు
- మునుగోడులో పైలట్ ప్రాజెక్టుగా టెస్టు కిట్లు ప్రారంభం
- కిట్లతో పరీక్షించగా 35 మంది గంజాయి తాగినట్లు నిర్ధారణ
- త్వరలోనే జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లకు టెస్టు కిట్లు అందుబాటులోకి

నవతెలంగాణ- మునుగోడు

కొన్నేండ్లుగా డ్రగ్స్, గంజాయి వాడకం విచ్చలవిడిగా పెరిగింది .ఒకప్పుడు ముఖ్యమైన నగరాలు, పట్టణాలకే పరిమితమైన డ్రగ్స్, ఇప్పుడు మారుమూల పల్లెలకూ కూడా విస్తరించాయి. ఇక గంజాయి అయితే అన్ని గ్రామాల్లోనా చాలా ఈజీగా దొరుకుతుంది. ప్రధానంగా యువత చిత్ర విచిత్రమైన డ్రెస్సులు , హెయిర్ స్టైల్స్ , ద్విచక్ర వాహనాలపై గంజాయిని సరఫరా చేసేందుకు సింబల్స్ వేసుకుంటున్నారు. స్కూల్, కాలేజీలకు వెళ్లే విద్యార్థులను టార్గెట్ గా పెట్టుకొని విద్యార్థులతో సన్నితంగా ఉంటూ విద్యార్థులను గంజాయికి ఆకర్షితులయ్యే విధంగా వ్యవహరిస్తున్నారు. బాయ్ , డాన్ , లక్కీ , మోడల్ వంటి పేర్లతో పల్లె పట్టణాలలో గంజాయి డ్రగ్స్ మాఫియాను కొనసాగిస్తున్నారు. యువకులు ఏమీ తెలియని వయస్సులో మత్తుకు బానిసై నేరాలకు పాల్పడుతున్నారు. భవిష్యత్తును పాడు చేసుకొని జైలు పాలవుతున్నారు. గంజాయి రహిత రాష్ట్రంగా ఏర్పాటు చేయాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి తెలంగాణ పోలీసులు యాంటీ నార్కోటిక్స్ బ్యూరో టీమ్లను ఏర్పాటు చేసి గంజాయి, మత్తు పదార్థాల అక్రమ రవాణాకు చెక్ పెడుతున్నారు.

గంజాయిని పట్టుకుంటున్నారని.. వాటిని సేవించే వారిని గుర్తించటం కష్టంగా మారుతోంది. మద్యం తాగి వెహికల్ నడిపేవారిని గుర్తించేందుకు పోలీసులు బ్రీత్ అనలైజర్లను ఉపయోగిస్తుంటారు. అయితే గంజాయి సేవించే వారిని గుర్తించేందుకు నిన్నటి వరకు ఎటువంటి మెషీన్లు అందుబాటులో లేవు. అయితే ఇక నుంచి గంజాయి తాగేవారు పోలీసుల నుంచి తప్పించుకోలేరు. వారి చేతికి ఆయుధాలు చిక్కాయి. గంజాయి తాగే వారిని గుర్తించేందుకు యాంటీ నార్కోటిక్స్ బ్యూరో అధికారులు రాష్ట్రంలోని అన్ని పోలీస్ స్టేషన్లకు గంజాయి టెస్ట్ కిట్లను అందిస్తున్నారు.

నల్గొండ జిల్లా మునుగోడులో పైలట్ ప్రాజెక్టుగా ఈ కిట్లను పరీక్షిస్తున్నారు. రెండ్రోజుల క్రితం పోలీసుల తనిఖీల్లో పట్టుబడిన కొందరికి టెస్ట్ కిట్లతో పరీక్షించగా. వారిలో 35 మంది గంజాయి తాగినట్లు తేలింది. దీంతో గంజాయి సప్లై చేస్తున్న వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. త్వరలో రాష్ట్రం మొత్తం అన్ని పోలీస్ స్టేషన్లలోనూ గంజాయి కిట్లను పంపిణీ చేస్తామని పోలీసులు వెల్లడించారు. డ్రంగ్ అండ్ డ్రైవ్ తరహాలోనే ఈ కిట్లతో పరీక్షలు నిర్వహిస్తామన్నారు. గంజాయి సేవించే వారు ఇక నుంచి తప్పించుకోలేరని పోలీసులు హెచ్చరించారు.

రాష్ట్రంలోనే మునుగోడు గంజాయి రహిత మండలంగా మొదటి స్థానంలో ఉంచాలన్నదే మా లక్ష్యం

మునుగోడు ఎస్సై వెంకటేశ్వర్లు



గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు మునుగోడు మండలంలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంచుకున్న మా మండలంను గంజాయి రహిత మండలం గా తీర్చిదిద్దడమే మా లక్ష్యం.మండలంలోని అన్ని గ్రామాలలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి గంజాయి రవాణా జరగకుండా ఉండేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాం . గంజాయి కి బానిసైన వారిని గుర్తించి టెస్ట్ చేసి కౌన్సిలింగ్ ఇచ్చి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్ణయాలు తీసుకుంటాం. ఇకనుంచి ఎవరు గంజాయి తాగిన ఇక నుంచి గంజాయి తాగేవారు పోలీసుల నుంచి తప్పించుకోలేరు.

కేంద్రబడ్జెట్‌లో ప్రముఖుల అభిప్రాయాలు

కేంద్ర బడ్జెట్‌తో ప్రజలకు ఒరిగేదేమీ లేదు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్



పార్లమెంట్లో నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో పేద మధ్యతరగతి ప్రజలకు ఒరిగేదేమీ లేదు. దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం సమస్యను పరిష్కరించడానికి బడ్జెట్లో ఎలాంటి చర్యలు తీసుకుంటారో వివరించలేదు. నల్లగొండ జిల్లా సంబంధించిన పెండింగ్ రైల్వే ప్రాజెక్టులు పూర్తి చేయడానికి తగిన నిధులు కేటాయింపులు జరగలేదు. నరేంద్ర మోడీ ఆర్భాటపు ప్రసంగాలే తప్ప ప్రజలకు ఉపయోగపడే విధంగా కేంద్ర బడ్జెట్ లేదు. వ్యవసాయ రంగానికి, పండించిన పంటలకు ధరల స్థిరీకరణ నిధి గురించి ప్రస్తావించలేదు. గ్రామీణ ఉపాధి హామీ నిధులను పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కేటాయింపులు లేవు. మొత్తంగా బడ్జెట్ను పరిశీలిస్తే పేదలపై భారాలు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వుంది. ఈ బడ్జెట్ ద్వారా ప్రభుత్వ రంగాన్ని క్రమంగా ప్రవేట్ పరం చేసే విధంగా ఉంది. తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్లో నిధుల కేటాయింపులో నిర్లక్ష్యం. తెలంగాణ నుండి ఎన్నికైన బీజేపీ పార్లమెంట్ సభ్యులు తెలంగాణ రాష్ట్రానికి నిధులు తేలేకపోవడం సిగ్గుచేటు. రాష్ట్రంలో భాజపా పార్లమెంట్ సభ్యులు ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప కేంద్ర ప్రభుత్వంపై ఎలాంటి ఒత్తిడి చేయలేదు.

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

- సీపీఐ జిల్లా కార్యదర్శి నెలకంటి సత్యం



కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగింది. బడ్జెట్లో కనీసం తెలంగాణ విభజన చట్టంలోని రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ప్రస్తావన తేలేదు. ఏ ఒక్క ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వకపోవడం బాధాకరం. ఆంధ్ర ప్రాంతానికి సంబంధించి పోలవరానికి జాతీయ హోదా ఇచ్చి పనులు నడుస్తున్నాయి. వెనుకబడిన నల్లగొండ లాంటి ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాల్లో కనీసం రంగారెడ్డి పాలమూరుకు జాతీయ హోదా ఇవ్వకపోవడం కపటమే. ఎనిమిది మంది బీజేపీ పార్లమెంటు సభ్యులు ఉన్న ఉపయోగం లేదు. ఏపీ, బీహార్ కు బడ్జెట్ కేటాయించారు. బడ్జెట్లో కనీసం తెలంగాణ పదాన్ని ఉచ్చరించకపోవడం దారుణం. భవిష్యత్తులో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు కోసం, విభజన చట్టంలోని హామీల అమలు కోసం యావత్ తెలంగాణ సమాజం అంతా ఐక్య ఉద్యమాలకు సన్నద్ధం కావలసిన అవసరముంది.

అధికారాన్ని కాపాడుకోవడం కోసమే ఏపీ, బీహార్ కు నిధుల వరద

- డీసీసీ జిల్లా అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్



కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు మరోసారి అన్యాయం జరిగింది. బడుగు, బలహీన వర్గాలకు సంబంధించిన బడ్జెట్ కాదు. పూర్తిగా కార్పొరేట్ వ్యవస్థకు కొమ్ము కాసింది. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పెద్దపీట వేయలేదు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించారు. ఎక్కడ అధికారం పోతుందోనన్న భయంతో అధికారాన్ని కాపాడుకోవడం కోసమే ఏపీ, బీహార్ రాష్ట్రాలకు నిధుల వరద పారింది.

ఆర్థిక అసమానతలకు పరిష్కారం చూపని బడ్జెట్

టీఎస్‌యూటీమండల అధ్యక్షుడు టి. నరసింహమూర్తి, నకిరేకల్

నవతెలంగాణ- నకిరేకల్



దేశంలో ఉన్న అసమానతల్ని పరిష్కరించే ప్రయత్నం బడ్జెట్ లో చేయలేదు. గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి,ఆహార సబ్సిడీలకు నిధులు గణనీయంగా తగ్గించారు. దేశ పౌరులందరికీ మెరుగైన జీవన నాణ్యత, ఆత్మగౌరవంతో కూడిన జీవనానికి భరోసా ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. గత బడ్జెట్ లో వార్షిక తలసరి ఆదాయం రూ.1.97 లక్షలకు పెరిగిందని చెప్పారు. గడచిన తొమ్మిది సంవత్సరాల్లో భారత ఆర్థిక వ్యవస్థ పరిమాణం ఒడిదుడుకులకు గురవుతూనే ఉంది. విద్య, వైద్యానికి ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వలేదు. గ్రామీణుల ఆదాయం, కొనుగోలు శక్తి పెంపు పై దృష్టి సారించలేదు. ప్రజల ఆర్థిక స్థితి మెరుగు పరిచే ప్రణాళికలేవి బడ్జెట్ లో ప్రస్తావించలేదు.

ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల ద్వారా మెరుగైన వైద్యం అందించాలి

- రుణమాఫీ పై ఉన్న ఇబ్బందులను సరిచేయండి
- ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య
- అమ్మా, నాన్న కష్టాన్ని గుర్తించండి
- విద్యార్థులకు గురువుగా కలెక్టర్ సి.నారాయణరెడ్డి బోధన



నవ తెలంగాణ- నార్కట్ పల్లి

ప్రవేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పని చేయాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి వైద్య సిబ్బందికి ఆదేశించారు. మంగళవారం ఆయన నార్కట్ పల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రిలో సిబ్బంది హాజరు రిజిస్టర్ తో పాటు, పురుష, మహిళా వార్డులు, డెలివరీ గది, వాక్సినేషన్ గది, ల్యాబ్ ను తనిఖీ చేశారు. ప్రతిరోజు ఎన్ని టెస్టులు టి- డయాగ్నిస్టిక్ సెంటర్ కు పంపిస్తున్నారని, అవుట్ పేషెంట్లు ఎంతమంది వస్తున్నారని, డాక్టర్ ఆదిత్యను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు 70 నుండి 80 వరకు ఓపి వస్తున్నదని డాక్టర్ తెలియజేశారు. పక్కనే ఉన్న యునాని ఆస్పత్రిని కలెక్టర్ తనిఖీ చేసి ఓపి రిజిస్టర్‌ను పరిశీలించారు. ప్రతి రోగి వివరాలను చిరునామా, సెల్ ఫోన్ నెంబర్ తో సహా తప్పనిసరిగా నమోదు చేయాలని చెప్పారు. అనంతరం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను. తనిఖీ చేశారు. రుణమాఫీ కోసం ఏర్పాటు చేసిన కౌంటర్లో ఇప్పటివరకు రుణమాఫీ పొందిన రైతుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. నార్కట్ పల్లి ఎస్‌బీఐ నుండి 484 మందికి లక్ష రూపాయల లోపు రుణాలు మాఫీ అయ్యాయని బ్యాంక్ మేనేజర్ తెలిపారు. రుణమాఫీ కోసం బ్యాంకుకు వచ్చిన రైతులతో ముఖాముఖి మాట్లాడారు . జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి వనమహోత్సవం కింద పాఠశాలలో మొక్కలు నాటారు. పాఠశాలలో చేపట్టిన తరగతి గదుల మరమ్మతులు, టాయిలెట్ల మరమ్మతు, ఇతర నిర్మాణాల వంటి పనులన్నీటిని 15 రోజుల్లో పూర్తి చేయాలన్నారు. మరో మూడు టాయిలెట్లు కావాలని ప్రధానోపాధ్యాయులు కోరగా తక్షణమే ఉపాధి హామీ కింద మూడు టాయిలెట్ల నిర్మాణాలను చేపట్టాలని ఎంపీడీవో ఉమేష్‌ను ఆదేశించారు. పాఠశాలకు 2 కంప్యూటర్లు కావాలని కోరగావెంటనే వాటిని మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. 10 వ తరగతి విద్యార్థులతో సోషల్ స్టడీస్ డిజిటల్ తరగతుల బోధనను పరిశీలించారు .

అమ్మ నాన్న కష్టాన్ని గుర్తించండి..

ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలని, ఇందుకు గ్రామస్తుల సహకారం తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. మండల పరిధిలోని బ్రాహ్మణ వెల్లేంల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలో వనమహోత్సవం కింద మొక్కలు నాటిన అనంతరం పాఠశాలలో చేపట్టిన పనులను తనిఖీ చేసి, అన్ని సౌకర్యాలు బాగున్నాయన్నారు. అనంతరం 6, 10వతరగతి గదులలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. అమ్మానాన్నల కష్టాన్ని గుర్తించి కష్టపడి చదవాలని విద్యార్థులకు సూచించారు. ఆయన విద్యార్థులకు పాఠాలు బోధించారు. గ్రామస్తులతో కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలను ప్రయివేటు పాఠశాలలకు దీటుగా తీర్చిద్దేందుకు ముందుకు రావాలని,ఆగస్టు 15 నాటికి గ్రామంలో ప్రయివేటు పాఠశాలలకు పిల్లలను పంపకుండా చూడాలన్నారు. అనంతరంపక్కనే ఉన్న ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. అంతేకాక బృహత్ పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించారు. బృహత్ పల్లే ప్రకృతి వనం చిట్టడవిలా పెరగడంతో ఆయన అభినందించారు.ఇతర చోట్ల కూడా పెద్ద ఎత్తున పల్లె ప్రకృతి వనాలు,బృహత్ పల్లె ప్రకృతి వనాలను పెంచాలని డీఆర్‌డీఓ నాగిరెడ్డిని ఆదేశించారు .ఆయన వెంట మండల ప్రత్యేక అధికారి, డిఆర్డిఓ నాగిరెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భూమన్న, డిప్యూటీ ఇంజనీర్ మహేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూకుట్ల నరసింహ రాములు వ్యవసాయ ఏ డి ఏ రాములు నాయక్, మండల వ్యవసాయ అధికారి గిరి ప్రసాద్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్యా తదితరులు ఉన్నారు.

రైతులకు అందుబాటులో బత్తాయి, నిమ్మ మొక్కలు

నవ తెలంగాణ- కొండమల్లేపల్లి



రైతులకు అందుబాటులో బత్తాయి, నిమ్మ మొక్కలు ఉన్నట్లు కొండమల్లేపల్లి ఉద్యానవన పరిశోధకులు డాక్టర్. రాజా గౌడ్ తెలిపారు. మంగళవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని చిన్న అడిచర్లపల్లి గ్రామం వద్ద ఉన్నటువంటి ఉద్యానవన పరిశోధన కేంద్రంలో సాత్పుడి నిమ్మంటు రకం పై అంటుకట్టిన బత్తాయి 15000 వేల మొక్కలు అందుబాటులో ఉన్నట్టు తెలిపారు. ఒక్కో మొక్క ఖరీదు రూ.110 , నిమ్మ రకాలైనటువంటి బాలాజీ, పొట్లూరి సెలక్షన్ అనే రెండు నిమ్మ రకాలు మొక్క దశలో ఉన్నాయని ఒక్కో నిమ్మ మొక్క ఖరీదు రూ.50 అని తెలిపారు. పండ్ల తోటలను సాగు చేసే రైతులు కొండమల్లేపల్లి ఉద్యానవన పరిశోధన కేంద్రానికి వచ్చి రికార్డులో తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. రైతులు దళారులను నమ్మి ఇతర ప్రాంతాలకు వెళ్లి ప్రైవేట్ నర్సరీల నుంచి నాణ్యత లేనటువంటి మొక్కలు తీసుకువచ్చి దిగుబడులేక నష్టపోవద్దన్నారు. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి రైతులు సహితం వచ్చి మొక్కలను తీసుకువెళు తున్నారన్నారు. రికార్డులో దరఖాస్తు చేసుకున్న రైతులకు మాత్రమే మొక్కలను అందజేయనున్నట్టు తెలిపారు.



ప్రధాన మురుగు కాల్వను శుభ్రం చేయాలి

- సీపీఐ(ఎం) బృందం డిమాండ్

నవతెలంగాణ -మిర్యాలగూడ

ప్రధాన మురికి కాలువలను శుభ్రం చేయాలని సీపీఐ(ఎం) బృందం డిమాండ్ చేసింది.మంగళవారం ఖమ్మం రోడ్ లోని మురుగు కాల్వను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాన మురుగు కాలవలలో చెత్తాచెదారం పిచ్చి మొక్కలతో నిండిపోయి ఉన్నాయన్నారు. దాని ఫలితంగా పందులు, దోమలు, ఈగల సైరవిహారం చేస్తున్నాయన్నారు. విష పురుగుల సంచరిస్తున్నాయని పరిసర ప్రాంతాల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా దోమలు వ్యాప్తి చెందడం వల్ల అవి కుట్టడం తో ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంవత్సర కాలంగా కాలువల సిల్ట్ తీయకపోవడంతో వర్షపు నీరు తో పాటు మురికి నీరు చేరి ఉంటుందని చెప్పారు. ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని తక్షణమే మురికి కాల్వలను శుభ్రం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రేముడాల పరశురాములు, రాగిరెడ్డి మంగా రెడ్డి, టౌన్ నాయకులు పల్లా బిక్షం, దైద దేవయ్య, తక్కలపల్లి ఏసుబాబు, బొంగరాల వెంకటయ్య, కంచి కేశవులు, సిర్ర మల్లయ్య, అంజయ్య, ఆర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైయినేజీ సమస్య పరిష్కరించాలని నిరసన

నవతెలంగాణ మిర్యాలగూడ

రోడ్డు, డ్రైయినేజీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో దామరచర్ల మండలంలోని అద్దంకి నార్కట్‌పల్లి జాతీయ రహదారిపై గ్రామస్తులు నిరసన తెలిపారు. సుమారు గంటపాటు నిర్వహించడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి బి దయానంద్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు భారీ ఎత్తున మట్టి కొట్టుకొని వచ్చి దామరచర్ల ప్రధాన సెంటర్లో జాతీయ రహదారిపై మేట పెట్టిందని ప్రయాణికులు ఇబ్బందులకు పడుతున్నారని ఆరోపించారు.ఈ విషయంపై అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అధికారులు తక్షణమే స్పందించి పరిష్కరించకపోతే ప్రజలను పెద్ద ఎత్తున సమీకరించి ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం ఏర్పాటు

నవతెలంగాణ శాలిగౌరారం

భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ జన్మదినం సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో బ్రైట్ ఫ్యూచర్ ఫౌండేషన్ వారి సహకారం తో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు వేముల భరత్ రాజ్, ఎన్‌ఎస్‌యూఐ నాయకులు మిర్యాల సాయి, కాంగ్రెస్ జిల్లా నాయకులు పరమేష్, నూక కిషోర్ గంధ శ్రీహరి నాగరాజు , రమేష్ పాల్గొన్నారు.

ఎంజీయూ పీహెచ్‌డీ,డిగ్రీ ఫలితాలు విడుదల

నవ తెలంగాణ- నార్కట్ పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం జూన్ 15న నిర్వహించిన పీహెచ్‌డీ ప్రవేశ పరీక్ష ఫలితాలను ఉప కులపతి ఆచార్య నవీన్ మెటల్ రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి , కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డా జి ఉపేందర్ రెడ్డి, డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డైరెక్టర్ ఆచార్య ఆకుల రవి లతో కలిసి సోమవారం విడుదల చేశారు. ఫలితాల వివరాలను ఎంజీయూ వెబ్ సైట్ లో అందుబాటులో ఉంచినట్లు , ప్రవేశాల ఇంటర్వ్యూల షెడ్యూల్‌ను వారం రోజుల్లో విడుదల చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా డిగ్రీ ఫలితాలను విడుదల చేశారు. మొత్తం 8118 మంది విద్యార్థులకు కాను 3,493 మంది , 43శాతం మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. మొదటి సెమిస్టర్ లో 37.47 రెండవ సెమిస్టర్ లో 35.65శాతం మూడవ సెమిస్టర్ లో 40.69శాతం నాల్గవ సెమిస్టర్ లో 41.61 శాతం అయిదవ సెమిస్టర్ లో 44.8శాతంఆరవ సెమిస్టర్ లో 45.68 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

ఇంటింటికి పూర్తిస్థాయిలో సర్వే

- డీఎంహెచ్‌ఓ కళ్యాణ్ చక్రవర్తి

నవతెలంగాణ- నకిరేకల్



ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి తిరిగి గ్రామంలో పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించాలని డీఎంహెచ్ఓ కళ్యాణ్ చక్రవర్తి ఆదేశించారు. మంగళవారం మండలంలోని మంగళపల్లి గ్రామంలో ఒగోడు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో జ్వర పీడితుల సంఖ్య అధికంగా పెరగడానికి గల కారణాలను అడిగి తెలుసుకుని గ్రామంలోని పలు వీధులలో తిరిగి అక్కడ ఉన్న పరిస్థితులను పరిశీలించారు. నీటి నిలువలను లేకుండా చూసుకోవాలని ప్రజలకు సూచించారు. మిషన్ భగీరథ నల్లాలకు ఆన్, ఆఫ్ స్విచ్‌లు లేకపోవడంతో నీరు వృథాగా పోతుండటానికి గమనించి వెంటనే ఆన్ ఆఫ్ స్విచ్ లను ఏర్పాటు చేయాలన్నారు. గ్రామంలో దోమల మందు పిచికారి చేయాలని గ్రామ కార్యదర్శి రవీందర్ రెడ్డిని ఆదేశించారు. లేనిపక్షంలో నల్లా కలెక్షన్లను బంద్ చేయాలన్నారు. గ్రామంలో జ్వర పీడితులు తగ్గేవరకు వైద్య శిబిరాన్ని నిర్వహించాలన్నారు. యాంటీ లార్వాల్ యాక్టివిటీస్ నిర్వహించాలని సూచించారు. ఈ శిబిరంలో 87 మందిని పరిశీలించారు. వారిలో 59 మందికి జ్వరం ఉన్నట్లు గుర్తించారు. మరో 52 మంది నుండి రక్త నమూనాలను సేకరించి నలగొండకు పంపించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ వేణుగోపాల్ రెడ్డి, డిఎంఓ దుర్గయ్య, మండల ప్రత్యేక అధికారి డాక్టర్ ఎస్ కిరణ్ కుమార్, ఎంపీ ఓ ఫర్వేజ్, ఒగోడు పిహెచ్‌సీ వైద్యాధికారి యోగస్వీ, సిహెచ్‌ఓ సునంద, హెచ్ ఈ ఓలు రాపోలు రవి, నర్సిహ చారి , సిబ్బంది పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికులకు 5వేల పింఛన్ ఇవ్వాలి

- జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగాని సీతారాములు

నవతెలంగాణ-మిర్యాలగూడ



కల్లగీత కార్మికులకు ఎన్నికల ప్రణాళికలోఇచ్చిన హామీలు అమలు చేయాలని, 50 ఏండ్లు నిండిన ప్రతి కల్లుగీత కార్మికుడికి ఎలాంటి షరతులు లేకుండా చేయూత పథకం ద్వారా ఐదు వేల పింఛన్ ఇవ్వాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగాని సీతారాములు డిమాండ్ చేశారు. మిర్యాలగూడలోని యూటీఎఫ్ భవనంలో మంగళవారం ఆ సంఘం మండల కమిటీ సమావేశం సంఘం మండల అధ్యక్షులు కర్నాటి లక్ష్మయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మూడవ శాసనసభ ఎన్నికల్లో విజయం సాధించి అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలను అమలు చేయాలన్నారు. ప్రమాదానికి గురై చనిపోయిన కుటుంబాలకు, శాశ్వత వికలాంగులకు పది లక్షల ఎక్స్‌గ్రేషియా నెల రోజులు లోపు ఇవ్వాలని, మెడికల్ బోర్డు నిబంధన ఎత్తివేయాలని, బెల్టు షాపులను పూర్తిగా నిషేధించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి జాజుల అంజయ్య మండల నాయకులు లింగయ్య, బోడ వెంకన్న, పురుషోత్తం, నరహరి, లక్ష్మయ్య, మదర్, లక్ష్మయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

వీధి కుక్కల పట్టివేత



నవతెలంగాణ-సూర్యాపేట

విద్యానగర్‌లోని 45వ వార్డులో వీధి కుక్కల బెడద ఎక్కువగా వుండడంతో వార్డు ప్రజలు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్‌కు ఫిర్యాదులు చేశారు. దీంతో మంగళవారం మున్సిపాలిటీ సిబ్బంది వాహనంతో వచ్చి వార్డులో పలు వీధులలో తిరుగుతున్న కుక్కలను పట్టి సంరక్షణ కేంద్రానికి తరలించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ మాట్లాడుతూ ప్రజలు వీధి కుక్కలకు ఆహారం వేయవద్దని, పెంపుడు కుక్కలను వీధులలోకి వదిలిపెట్టవద్దని అన్నారు. వార్డు ప్రజలకు ఉచితంగా మినరల్ వాటర్ పంపిణీ చేయడంతో పాటు ఆయుష్మాన్ భారత్, విశ్వకర్మ వంటి కేంద్ర ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన కల్పిస్తున్నట్టు తెలిపారు. ఆయుష్మాన్ భారత్, విశ్వకర్మ ఉచితంగా ఆన్ లైన్ నమోదుతో పాటు మహిళలకు కుట్టు శిక్షణ, మగ్గం వర్క్ లను ఉచితంగా నేర్పిస్తున్నామని పేర్కొన్నారు.

కార్పొరేట్ సెలూన్లను నిషేధించాలి

- నాయీ బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్



నవతెలంగాణ-నేరేడుచర్ల

కార్పొరేట్ హెయిర్ సెలూన్‌లను నిషేధించాలని నాయీ బ్రాహ్మణ సేవా సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు గొట్టిపర్తి శ్రీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేరేడుచర్ల పట్టణ కేంద్రంలో జరిగిన నాయీ బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 30 సంవత్సరాలుగా నాయి బ్రాహ్మణ వృత్తి నే జీవనాధారంగా నేరేడుచర్ల పట్టణ కేంద్రంలో నివసిస్తున్న నాయి బ్రాహ్మణ కుటుంబాలు ఈ కార్పొరేట్ హెయిర్ సెలూన్ వలన వీధిన పడే అవకాశం ఉందన్నారు. వీటిపై గతంలోనే అధికారులకు వినతిపత్రం అందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ జిల్లా కమిటీ సభ్యులు ఎటుకూరి నాగరాజు, ఉపేందర్, రమేష్ నేరేడుచర్ల సంఘం అధ్యక్షులు మొగరాల వాసు ప్రధాన కార్యదర్శి కాపర్తి శ్రీను ఉపాధ్యక్షులు రాచమల్ల కృష్ణ, మేడిపల్లి నాగయ్య, పిలుట్ల లక్ష్మణ్, వీరస్వామి, యాదగిరి పాల్గొన్నారు.

సమస్యలకు నిలయంగా మోడల్ స్కూల్





- తలుపులు లేని తరగతి గదులు, విరిగిన ఫ్యాన్లు
- ప్రమాదకరంగా విద్యుత్ స్విచ్ బోర్డులు
- నిరుపయోగంగా మరుగుదొడ్లు.. తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాలికలు
- సమస్యను సత్వరమే తీర్చాలంటూ విద్యార్థుల వేడుకోలు



నవతెలంగాణ-మఠంపల్లి

పేద పిల్లలు చదువుతున్న మోడల్ స్కూల్ సమస్యల నిలయంగా మారింది. స్కూల్లో తలుపులు లేని తరగతి గదులు, విరిగిన ఫ్యాన్లు, నిరుపయోగంగా మారిన బాలికల మరుగుదొడ్లు దర్శనమిస్తుండంతో ఏటేటా విద్యార్థుల సంఖ్య తగ్గిపోతోంది. మఠంపల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో సుమారు 440 మంది పిల్లలు ఆరు నుండి ఇంటర్ వరకు చదువుతున్నారు. ఇదే పాఠశాలలో గత రెండు సంవత్సరాల క్రితం 730 మంది పిల్లలు విద్యనభ్యసించేవారు. వీరంతా చుట్టుపక్కల ఉన్న పది తండాల నుండి వచ్చేవారు. అనేక కారణాలతో ఈ ఏడాది చేరికలు బాగా తగ్గిపోయాయి. పాఠశాల భవనం పైకప్పు నుండి వర్షం వస్తే కురుస్తోంది. గోడలు చెమ్మతో నిండుకుంటున్నాయి. విద్యుత్ బోర్డు ఊడిపోయి వైర్లు బయటకు వచ్చి ప్రమాదకరంగా మారాయి. బాలికల మరుగుదొడ్లు తలుపులు పగిలి పూర్తిగా పాడైపోవడంతో, గత రెండు సంవత్సరాలుగా బాలికలు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. తరగతి గదులలో 50 ఫ్యాన్లు ఉండగా అందులో సగానికి పైగా పనిచేయడం లేదు. కొన్ని ఫ్యాన్లు పూర్తిగా విరిగిపోయి ఉన్నాయి. రహదారి సౌకర్యం సరిగా లేక వర్షం వస్తె మెయిన్ రోడ్డు నుండి నాలుగు ఫర్లాంగులు మట్టిలో నడిచి వెళ్లాలంటే విద్యార్థులు కన్న కష్టాలు పడుతున్నారు. పాఠశాలలో ల్యాబులు పరికరాలు దుమ్ము ధూళితో కూడుకొని ఉన్నాయి. ల్యాబ్లు మెరుగుపరచాలని విద్యార్థులు కోరుతున్నారు. ఉపాధ్యాయుల సమయపాలన పాటించాలని, సమన్వయంతో పాఠశాల నడపాలని పలువురు సూచిస్తున్నారు.

అసౌకర్యాలు ఉన్నమాట వాస్తవమే: ప్రిన్సిపాల్ రమేష్

ఈ విషయమై ప్రిన్సిపాల్ రమేష్ వివరణ ఇస్తూ పాఠశాలలో అనేక అసౌకర్యాలు ఉన్న మాట వాస్తవమేనని తెలిపారు. ఆయా విషయాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గిపోవటానికి రవాణా సౌకర్యం సరిగా లేక కోవడమే కారణమన్నారు.

కేంద్ర బడ్జెట్‌పై ప్రముఖుల అభిప్రాయాలు

రైతాంగానికి ప్రయోజనం లేని బడ్జెట్

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌తో రైతాంగానికి ఎలాంటి ప్రయోజనం లేదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి విమర్శించారు. ఇది ముమ్మాటికి రైతు వ్యతిరేక బడ్జెట్ అన్నారు. రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలని ఢిల్లీలో ఏడాది పాటు ఆందోళన చేసిన సందర్భంగా రైతాంగానికి ఇచ్చిన రాతపూర్వక హామీల ప్రస్తావన ఈ బడ్జెట్‌లో లేకపోవడం దేశంలో ఉన్న రైతాంగాన్ని మోసం చేయడమేనని ఆరోపించారు. బడా కార్పొరేట్ శక్తులకు ఈ బడ్జెట్‌లో రాయితీలు కల్పించారన్నారు. రైతు పండించిన పంటలకు కనీస మద్దతు ధరగురించి ప్రస్తావన లేదన్నారు. ప్రభుత్వ ఆదాయాలు 14.5 శాతం పెరిగితే ఖర్చులు 5.94 శాతం మాత్రమే పెరిగాయని పేర్కొన్నారు. నిరుద్యోగాన్ని పరిష్కరించే పేరుతో బడ్జెట్ మోసానికి పూనుకుందని విమర్శించారు. భారతదేశ యువతలో నైపుణ్యాలను పెంపొందించే పథకాలను కూడా బడ్జెట్ హైలైట్ చేసిందని ఇది మళ్లీ అధిక నిరుద్యోగ సమస్యను పరిష్కరించదని పేర్కొన్నారు. 2016, 2022 సంవత్సరాల్లో స్కిల్ ప్రమోషన్ స్కీమ్‌ల ద్వారా శిక్షణ పొందిన యువతలో 18 శాతం మందికి మాత్రమే ప్లేస్‌మెంట్ లభించిందని మరోసారి, ఆర్థిక వ్యవస్థ విస్తరించకపోతే ఉద్యోగ అవకాశాలు పెరగవని పేర్కొన్నారు. ప్రధానంగా ఈ బడ్జెట్ సంపన్నులను మరింత సంపన్నం చేయడం, పేదలను మరింతగా పేదరికంగా చేయడమే లక్ష్యంగా ఉందన్నారు.

పేదలను విస్మరించే బడ్జెట్

వ్యకాస జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు



నవతెలంగాణ-సూర్యాపేట

కేంద్ర ప్రభుత్వం మోడీ సర్కారు ప్రవేశపెట్టిన 2024-25 కేంద్ర బడ్జెట్ పేద ప్రజలను విస్మరించే విధంగా ఉన్నదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు, అఖిల భారత కౌన్సిల్ సభ్యులు ములకలపల్లి రాములు విమర్శించారు. సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆహార భద్రత ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే విధంగా ఉందని అన్నారు. దేశంలో ఉన్న పేదలందరికీ ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఆహార భద్రత పౌష్టికాహారం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆహారభద్రతకి రెండు లక్షల 50 వేల కోట్లు కేటాయించాల్సింది పోయి ఈ బడ్జెట్లో కేవలం రెండు లక్షల 5 వేల కోట్లు మాత్రమే కేటాయించారని విమర్శించారు. ఉపాధి హామీ చట్టానికి గత సంవత్సరం 85 వేల కోట్లు ఇచ్చి ఈ సంవత్సరం 85 వేల కోట్లకే పరిమితం చేశారని పేర్కొన్నారు. అచ్చేద్దిన్ అనే పేరుతో అధికారులకు వచ్చిన మోడీ సర్కార్ గడిచిన 10 సంవత్సరాల కాలంలో పేదల జీవితాలు మరింత దుర్భరంగా మారాయని పేర్కొన్నారు. పేదలకు రైతులకు వ్యతిరేకమైన బడ్జెట్ అని ఆయన విమర్శించారు.

ప్రజా వ్యతిరేక బడ్జెట్..

వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు



నవతెలంగాణ-సూర్యాపేట

నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజావ్యతిరేక బడ్జెట్ అని ఈ బడ్జెట్ వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదలకు వ్యతిరేకమైన బడ్జెట్ అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టి పల్లి సైదులు అన్నారు. ఈ బడ్జెట్‌లో కార్పొరేట్ శక్తులను, విదేశీ పెట్టుబడి దారుల సంతృప్తి పరచడం తప్ప దేశంలో ఉన్న ప్రజల కష్టాలను తీర్చే బడ్జెట్ కాదన్నారు. ఆహార ఉత్పత్తి ధరలు 3.8 నుండి 7.5శాతం కు పెరిగాయన్నారు. ఆహార భద్రతకు ఈ బడ్జెట్‌లో రూ.2 వేల కోట్లకు తగ్గించిందన్నారు. ఈ కేటాయింపులు చూస్తేఆహార భద్రతను పూర్తిగా విస్మరించినట్టుగా ఉందన్నారు. నేషనల్ క్రైమ్ బ్యూరో ప్రకారం రైతుల ఆత్మహత్యల కంటే గ్రామీణ పేదల ఆత్మహత్యలు రోజురోజుకు పెరుగుతున్నాయన్నారు. ఉపాధి హామీకి రెండు లక్షల కోట్ల రూపాయలు కేటాయించాల్సి ఉందన్నారు. విద్య వైద్యానికి నిధుల కేటాయింపుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కిందగత సంవత్సరం 54 వేల కోట్లు కేటాయించారని, ఖర్చు మాత్రం 32 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

మెరుపులేమీ లేని సాధారణ బడ్జెట్

బ్యాంకింగ్ రంగ నిపుణులు పెద్దిరెడ్డి గణేష్



నవతెలంగాణ-సూర్యాపేట

ఈ బడ్జెట్లో సంచలమైన విషయాలు ఏమీ లేవని ఉన్నంతలో అందర్నీ సంతృప్తి పరచడానికి కృషి చేసినట్లుగా కనపడుతుందని బ్యాంకింగ్ రంగ నిపుణులు పెద్దిరెడ్డి గణేష్ అన్నారు. ముఖ్యంగా మధ్య తరగతి ఉద్యోగస్తులు వేతన జీవులకు ఎటువంటి భారం కలిగించకుండా పలు జాగ్రత్తలు తీసుకున్నట్లుగా స్పష్టంగా కనిపిస్తుందని పేర్కొన్నారు. మరీ ముఖ్యంగా సొంత మెజారిటీ లేకపోవడం, ప్రతిపక్షం బలంగా ఉండటం, నితీష్ కుమార్, చంద్రబాబులపై ఆధారపడటం అనే అంశాలు బడ్జెట్ మీద తీవ్రమైన ప్రభావాన్ని చూపించినట్లు కనిపిస్తుందని పేర్కొన్నారు. ఇన్కమ్ టాక్స్ స్లాబ్‌ని మూడు లక్షల ఆదాయం మించి ఉన్నవాళ్లు కూడా ఐదు శాతం చెల్లించాలన్నది నిరుత్సాహకరమైన అంశం అని తెలిపారు. దీనిద్వారా ఎక్కువ మందిని ఇన్కమ్ టాక్స్ చెల్లింపుదారుల పరిధిలోనికి తీసుకురావాలని ఆర్థిక మంత్రి కృతనిశ్చయంగా ఉన్నట్లుందన్నారు. ఆంధ్రప్రదేశ్ పై చంద్రబాబు కోరిక పైన వరాల వర్షం కురిపించారని అలాగే నితీష్ కుమార్ వెలువడిలో ఉన్న బీహార్ కు కూడా వరాలు ఇచ్చారని తెలిపారు. ఈ బడ్జెట్లో అధిక సంఖ్యలో ఉన్న అల్ప, మధ్య ఆదాయ వర్గాల వారికి ఎటువంటి భారం వేయకుండా జాగ్రత్త తీసుకున్నట్టు కనపడుతుందన్నారు.

బలహీన వర్గాలకు ఒరిగింది ఏమీలేదు

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి యస్‌కె. యాకూబ్



నవతెలంగాణ-గరిడేపల్లి

తాజా బడ్జెట్‌తో పేద బడుగు బలహీన వర్గాలకు ఒరిగింది ఏమి లేదని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి యస్‌కె. యాకూబ్ అన్నారు. ఆకలి చావులను పెంచేదిగా ఆహార భద్రత బడ్జెట్ ఉందని పేద ప్రజలను విస్మరించే విధంగా ఉన్నదని విమర్శించారు. దేశంలో ఉన్న పేదలందరికీ ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఆహార భద్రత పౌష్టికాహారం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆహారభద్రతకి రూ.2.50 లక్షల కోట్లు కేటాయించాల్సింది పోయి ఈ బడ్జెట్లో కేవలం రూ.2.05 లక్షల కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. ఉపాధి హామీ చట్టానికి గత సంవత్సరం 85 వేల కోట్లు ఇచ్చి ఈ సంవత్సరం 85 వేల కోట్లకే పరిమితం చేశారని వారి విమర్శించారు. అచ్చుద్దిన్ అనే పేరుతో అధికారులకు వచ్చిన మోడీ సర్కార్ గడిచిన 10 సంవత్సరాల కాలంలో పేదల జీవితాలు మరింత దుర్భరంగా మారాయని వారు విమర్శించారు. కేంద్ర బడ్జెట్ కార్పొరేట్లకు పెట్టుబడిదారులకు ఉపయోగపడే బడ్జెట్ అని వారు అభివర్ణించారు. పేదలకు రైతులకు వ్యతిరేకమైన బడ్జెట్ అని కేవలం కార్పొరేట్ కంపెనీలకు ఊరట నిచ్చే బడ్జెట్ అని పేదలు పెదలు గానే ఉండాలని నిర్ణయం చేసినా బడ్జెట్ అని దుయ్యబట్టారు.

గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలి

నవతెలంగాణ-తిరుమలగిరి



గ్రామీణ యువత క్రీడారంగంలో రాణించాలని ఎస్‌విడి స్పోర్ట్స్ క్లబ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఇస్లావత్ నవీన్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అనంతారం మోడల్ స్కూల్‌లోని కొంతమంది విద్యార్థులకు వాలీబాల్ టీషర్ట్స్ అందజేసి మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని క్రీడల్లోనూ తమ ప్రతిభను చాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ బాలరాజు, స్కూల్ పీఈటి వీరమల్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్మిత సభర్వాల్‌ను అనర్హురాలిగా ప్రకటించాలి

నవతెలంగాణ-సూర్యాపేట



వికలాంగులను కించపరిచిన ఐఏఎస్ స్మిత సభర్వాల్‌ను అనర్హురాలిగా ప్రకటించాలని, తక్షణమే కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పిఆర్‌డి)జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అరవపల్లి లింగయ్య, వీర వెంకన్నలు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక పాత బస్టాండ్ సెంటర్‌లో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శిగా పని చేస్తున్న సీనియర్ ఐఏఎస్ అధికారి స్మిత సభర్వాల్ వికలాంగులను కించపరిచే విదంగా జులై 21న ట్విట్టర్‌లో పోస్ట్ పెట్టినారని పేర్కొన్నారు. సమాజంలో వికలాంగులకు ఉన్న అవకాశాలను తగ్గించే విదంగా మాట్లాడడం సరైంది కాదన్నారు. ట్రెయిన్లో నుంచి దొంగలు తోసేస్తే ఒక కాలును పోగొట్టుకుని, వెన్నెముక గాయాలకు గురైన అరుణిమా సిన్హా ఎవరెస్ట్ ఎక్కిందని పేర్కొన్నారు. ఎవరెస్టును అధిరోహించిన ప్రపంచంలోనే తొలి ఫిమేల్ యాంప్యుటీగా ఘనత సాధించింది వికలాంగురాలె కదా అని అన్నారు. వైకాల్యం కలిగిన డాక్టర్స్ మనోభావాలు దెబ్బతినెలా మాట్లాడే హక్కు ఎవ్వరు ఇచ్చారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమం లో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా నాయకులు శిరం శెట్టి రామారావు, రమేష్, వెంకట్, నాగేశ్వరరావు, వనితా, చంద్రమ్మ పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-తిరుమలగిరి

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) తిరుమలగిరి మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని తిరుమలగిరి, అనంతారం, తాటిపాముల, వెలిశాల, గుండెపురి తదితర పాఠశాలల్లో సభ్యత నమోదు నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి జి వెంకటయ్య, జిల్లా కార్యదర్శి సున్నపోజు సోమయ్య మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగుల నాలుగు విడతల పెండింగ్ కరువు భత్యం బకాయిలను వెంటనే ప్రకటించాలని, ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛ కార్మికులను నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల శాఖ అధ్యక్షులు చల్లగుండ్ల సోమయ్య ,ప్రధాన కార్యదర్శి వి ఎల్ ఎస్ చార్యులు, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు దామెర శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆవిష్కర్తలకు మంచి అవకాశం

- జిల్లా కోఆర్డినేటర్ కె.రాజు


నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

వినూత్నంగా ఆలోచించే వారికీ ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమం మంచి వేదిక అని జిల్లా కోఆర్డినేటర్ కే రాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతన ఆవిష్కరణలు, పోటీలపై అన్ని మండలాల్లో,, గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. పోస్టర్లు, కరపత్రలు, వాట్సాప్ గ్రూప్‌ల ద్వారా సమాచారాన్ని వివరిస్తూ చైతన్యపరుస్తున్నామని తెలిపారు. ఆవిష్కరణల సంఖ్య పెంచి వాటిని రూపొందించే వారిని ప్రోత్సచేందుకు పర్యవేక్షణలో కృషి చేస్తున్నాం అని తెలిపారు. ఆగస్టు 3వ తేదీ లోపు తగు వివరాలతో దరఖాస్తులను వాట్సాప్ ద్వారా పంపించాలి ఆయన పేర్కొన్నారు.

పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలి

- గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు భూక్య పాండు నాయక్

నవతెలంగాణ-నేరేడుచర్ల



పోడు భూములు సాగు చేసుకుంటున్న గిరిజనులకు హక్కు పత్రాలు ఇవ్వాలని గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు భూక్య పాండు నాయక్ జిల్లా అధ్యక్షులు మాలోత్ బాలునాయక్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మఠంపల్లి మండల కేంద్రంలో ఈ నెల 30, 31న జరిగే గిరిజన చైతన్య సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ పాలకీడు మండల కేంద్రంలోగిరిజన నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. అనేక పోరాటాల ఫలితంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన అభ్యున్నతి కొరకు చట్టసభలలో ఆమోదించిన చట్టాలను ఉపకార పథకాలు ప్రభుత్వ ఉత్తర్వులు అమలు జరిపించుకునే విధంగా తెలంగాణ గిరిజన సంఘం కార్యకర్తలను గిరిజన యువకులను చైతన్యం చేయడం కొరకు గిరిజన సంఘం ఆధ్వర్యంలో సదస్సు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అనంతరం సదస్సుకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు కందగట్ల అనంత ప్రకాష్, మాజీ సర్పంచ్ గుర్రం ధనమూర్తి గిరిజన సంఘ నాయకులు బానోతు రాజనాయక్, భూక్య శంకర్ నాయక్, మాలోత్ నాగేశ్వరరావు, లావూరి రాజు నాయక్, సైదా నాయక్, బాణావత్ ప్రత్యా నాయక్, హతి రామ్ నాయక్, సురేష్ నాయక్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు మెరుగైన విద్యాబోధన చేయాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

నవతెలంగాణ-చివ్వెంల



ఉపాధ్యాయులు విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన చేయాలని, అలాగే నాణ్యమైన ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. మంగళవారం చివ్వెంల మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. విద్యార్థుల హాజరు రిజిస్టర్, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని, ఏ సబ్జెక్ట్‌లో విద్యార్థులు వెనుకంజలో ఉంటారో ఉపాధ్యాయులు గుర్తించి వారిపై ప్రత్యేక చొరవ తీసుకొని పరీక్షల నాటికి అధిక మార్కులు వచ్చేలాగా కృషి చేయాలని ఉపాధ్యాయులకి సూచించారు. విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉంటే తమకి తెలియజేయాలని కలెక్టర్ విద్యార్థులతో అన్నారు. అనంతరం పీహెచ్‌సిని తనిఖీ చేసి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, సిబ్బంది అందరు అందుబాటులో ఉండాలని కలెక్టర్ సూచించారు. తదుపరి మెడికల్ రికార్డ్, ఓపి రిజిస్టర్ పరిశీలించారు. పీహెచ్‌సికి వచ్చే రోగులకు టెస్టులు చేపట్టి వచ్చే రిపోర్ట్ ఆధారంగా మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.

దమ్ముంటే బహిరంగ చర్చకురా...



- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డికి మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి సవాల్

నవతెలంగాణ-సూర్యాపేట

సూర్యాపేట జిల్లాలో ఏం అభివృద్ధి చేశారో చెప్పడానికి ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డికి దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని అని మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి సవాల్ విసిరారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయం వద్ద అయన మీడియాతో మాట్లాడారు. తాను మూడు పర్యాయాలు ఓడిపోయినా.. ప్రజల మధ్యనే ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసమే పని చేస్తున్నానని, ఇన్ని సంవత్సరాలు గెలిచిన జగదీష్ రెడ్డి ఇంతవరకు ప్రజలకు ఏం చేశావని ఆయన ప్రశ్నించారు. సూర్యాపేటకు విద్యుత్ శాఖ మంత్రిగా ఉండి కొత్త సబ్ స్టేషన్ ఏమైనా తెచ్చావా, విద్యాశాఖ మంత్రిగా ఉండి ఒక పాఠశాలను తీసుకొచ్చావా అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కౌన్సిలర్ సిరివెళ్ల లక్ష్మీకాంతమ్మ వెంకటేశ్వర్లు, రాపర్తి శ్రీనివాస్, గండూరి రమేష్, చింతమల్ల రమేష్, గోదాల రంగారెడ్డి, అనంతుల యాదగిరి, సిరివెళ్ల శబరి, బైరు దుర్గయ్య, చెంచల శ్రీనివాస్, రావుల రాంబాబు, సాయి నేత, నిఖిల్ నాయుడు, వాసు, సైదులు, కెక్కిరేణి శ్రీనివాస్, రహీం, సతీష్, గుండాగాని నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

సద్దుల చెరువు అలుగును ఆక్రమించడం తోనే ఇండ్లు నీట మునుగుతున్నాయ్..

సద్దుల చెరువు నుంచి వచ్చే అలుగును కొందరు ఆక్రమించడంతో వరద నీరు ఇండ్లలోకి వచ్చి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక 28వ వార్డులో మార్నింగ్ వాక్ నిర్వహించి ప్రజల నుంచి సమస్యలు తెలుసుకుని మాట్లాడారు. ఖాళీ స్థలాలున్న యజమానులు ముందుకు వచ్చి తమ భూములను శుభ్రం చేసుకోవాలని కోరారు. అధిక వరద వచ్చినప్పుడు తమ ఇండ్లన్నీ మునుగుతున్నాయని స్థానికులు చెప్పడంతో ఆయన వెంటనే అధికారులతో మాట్లాడి దాదాపు 450 మీటర్లు బాక్స్ డ్రైనేజీ కడితే అధిక వరద నుంచి రక్షణ పొందే అవకాశం ఉంటుందని ఆమేరకు బాక్స్ డ్రైనేజీ పనులు జరిపెందుకు చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. పట్టణంలో సమస్యలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాస్, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కౌన్సిలర్ సిరివెళ్ల లక్ష్మీకాంతమ్మ వెంకటేశ్వర్లు, రాపర్తి శ్రీనివాస్, గండూరి రమేష్, చింతమల్ల రమేష్, గోదాల రంగారెడ్డి, అనంతుల యాదగిరి, సిరివెళ్ల శబరి, బైరు దుర్గయ్య, చెంచల శ్రీనివాస్, రావుల రాంబాబు, సాయి నేత, నిఖిల్ నాయుడు, వాసు, సైదులు, కెక్కిరేణి శ్రీనివాస్, రహీం, సతీష్, నరేందర్ ఉన్నారు.

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అభివృద్ధికి కృషి..

పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించేలా కృషి చేస్తామని రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి లతో కలిసి మంగళవారం స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పలు వార్డులను సందర్శించి అందుతున్న వైద్య సేవలను రోగులను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు మంచి వైద్య అందిస్తున్నాడంతో జనరల్ ఆసుపత్రికి సూర్యాపేట ప్రాంతంతో పాటు కోదాడ, హుజూర్నగర్, తుంగతుర్తి, నకిరేకల్ ప్రాంతాల నుండి రోగులు వస్తున్నారని గుర్తు చేశారు. ఆసుపత్రి అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిలతో సంప్రదింపులు చేసి నిధులు కేటాయించేలా కృషి చేస్తామన్నారు. ఆయన వెంట వైద్యులు డాక్టర్ జనార్దన్ డాక్టర్ నరసింహ, డాక్టర్ సంధ్య ఉన్నారు.

ఫిర్యాదు దారులకు భరోసా కల్పించాలి

- ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

నవతెలంగాణ-చివ్వెంల



పోలీసు స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారులకు కనీస సౌకర్యాలు కల్పించి వారికి భరోసా కల్పించాలని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. పోలీస్ స్టేషన్‌ల పరిశీలనలో భాగంగా మంగళవారం చివ్వెంల, పెనపహాడ్ పోలీస్ స్టేషన్‌లను ఆయన పరిశీలించారు. స్టేషన్ రికార్డ్స్, రిశప్షన్ సెంటర్స్, పిటిషన్ మెనేజ్మెంట్ సిస్టంను తనిఖీ చేసి మాట్లాడారు. నిత్యం వాహనాల తనిఖీలు, డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేయాలి అన్నారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించి సహాయ సహకారాలు అందించాలని సూచించారు. అక్రమ రవణా చేసే వారిపై, పాత నేరస్తులపై నిఘా ఉంచాలన్నారు. పెనపహాడ్ మండలం పరిధిలోని తండాలకు చెందిన యువత ఎక్కువ మంది వివిధ జిల్లాల్లో గంజాయి రవాణా కేసుల్లో దొరుకుతున్నారని దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి అవగాహన కల్పించాలని ఆదేశించారు. గంజాయి నిందితులపై ప్రత్యేక సర్వెలైన్స్ చేపట్టాలని ఆదేశించారు. ఆయన వెంట ఎస్సైలు, సిబ్బంది ఉన్నారు.

గత ప్రభుత్వ తప్పిదాల వల్లనే భూ సమస్యలు

- మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావు

నవతెలంగాణ-సూర్యాపేట



గత ప్రభుత్వాలు అవలంభించిన విధానాలు, తప్పిదాల వల్లనే నేడు అనేకమంది రైతులు సామాన్య ప్రజలు భూ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని మాజీ రాజ్యసభ సభ్యులు, మాజీ పీసీసీ అధ్యక్షులు వి హనుమంతరావు అన్నారు. మంగళవారం స్థానిక రెడ్ హౌస్(జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో) ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నడిగూడెం మండలం రామాపురం గ్రామానికి చెందిన రైతు మేడం ముత్తయ్యకు వారసత్వంగా వచ్చిన భూమిని ఇతరులు కబ్జా చేయడం బాధాకరమన్నారు. రైతుకు వచ్చిన భూ సమస్య విషయంలో అప్పటి రెవెన్యూ అధికారులదే పూర్తి తప్పిదమన్నారు. బాధితుల నుంచి వివరాలు తెలుసుకునేందుకు తాను గ్రామానికి వెళ్లానని వారితో మాట్లాడానని చెప్పారు. అసలు పట్టాదారులను కాదని అనర్హులకు పట్టాలు చేశారని విమర్శించారు. ధరణిని పూర్తి ప్రక్షాళన చేయ్యాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేయనున్నట్లు తెలిపారు. గతంలో పటేల్, పట్వారి వ్యవస్థ గ్రామాల్లో ఉన్నప్పుడు ఈలాంటి భూ సమస్యలు లేవని ఆ వ్యవస్థ రద్దు కావడంతో దానికి తోడు ధరణి రావడంతో అనేక భూ సమస్యలు పెరిగాయన్నారు. ఆత్మహత్యాయత్నాలు సమస్యలకు పరిష్కారాలు కావన్నారు. అన్యాయం ఎక్కడ ఉంటే అక్కడ తానుంటానని పేర్కొన్నారు. సమస్యలు పరిష్కారం అయ్యే వరకు బాధితుల పక్షాన తాను ఎల్లప్పుడూ అండగా నిలబడుతనని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు అంజాద్ అలీ,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరెని శ్రీనివాస్, నాయకులు వీరన్న నాయక్,కోతి గోపాల్ రెడ్డి, గోదాల రంగారెడ్డి, కౌన్సిలర్లు గండూరి రమేష్, శబరి పాల్గొన్నారు.

గొలనుకొండలో వాటర్‌ప్లాంట్ ప్రారంభోత్సవం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం గొలనకొండ గ్రామంలో గత రెండు నెలలుగా నీటి కొరతతో గ్రామ ప్రజలు ఇబ్బందులకు గురవుతుండగా, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి రూ.70వేలు వెచ్చించి మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు



తెలిపారు.ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, జనగాం ఉపేందర్‌రెడ్డి వాటర్ ప్లాంట్ ప్రారంభించాల్సి ఉండగా గ్రామస్తులే వాటర్ ప్లాంట్‌ను ప్రారం భించారు.ఈ కార్యక్రమంలో పార్టీల కతీతంగా గ్రావ ప్రజలు హాజరై ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

యూనియన్ బ్యాంకును సందర్శించిన కలెక్టర్

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట యూనియన్ బ్యాంక్ బ్రాంచ్‌ని కలెక్టర్ హనుమంత్ కే జేండగే మంగళవారం సందర్శించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రుణమాఫీ లబ్దిదారులకు ఏమైనా



ఇబ్బందులు కలుగుతున్నాయని బ్యాంక్ అధికారులు అడిగి తెలుసుకున్నారు .బ్యాంక్ అధికారులు చెప్పిన విషయాల పట్ల ఆయన సానుకూలత వ్యక్తం చేశారు. రుణమాఫీ యూనియన్ బ్యాంక్ లబ్దిదారుల వివారాలను మేనేజర్ ఎం.సత్తయ్య కలెక్టర్‌కు వివరించారు.

అవుట్‌సోర్సింగ్ ఏఎన్ఎంల కాలపరిమితి పొడగించాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీల ద్వారా విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఎంలను రెగ్యులర్ చేయాలని, వారి పనికాలాన్ని పొడగించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం ఏఎన్ఎం సమస్యలపై కోఠిలోని ఆరోగ్యం,కుటుంబ సంక్షేమ కమిషనర్ కార్యాలయం ముందు యాదాద్రి భువనగిరి జిల్లా ఏఎన్ఎంల సమస్యలపై నిరసన తెలిపారు.వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశంతో కలిసి పాల్గొని వారు మాట్లాడుతూ మూడేండ్లుగా ఏఎన్ఎంలు ప్రజలకు సేవలు అందిస్తున్నారని తెలిపారు. వారిని అవుట్‌సోర్సింగ్ విధానంలో కాకుండా కాంట్రాక్ట్ విధానంలో కొనసాగించాలనికోరారు.ఈ నెలతో కాల పరిమితి



ముగుస్తున్నందున వారిని కొనసాగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కోరారు.నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం కమిషనర్‌కు యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ యూనియన్ - సీఐటీయూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఫసిద్దీన్ యాదనాయక్,మాజీ రాష్ట్ర అధ్యక్షులు కదారి బలరాం, సీఐటీయూ యాదాద్రిభువనగిరి జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మంజుల, కవిత, కోశాధికారి సంధ్య, నాయకులు ప్రశాంతి, సౌందర్య ,పద్మ , సాయిదా ,విజయలక్ష్మి, స్వరూప పాల్గొన్నారు.

కేంద్రబడ్జెట్‌లో ప్రముఖుల అభిప్రాయాలు

వికసిత భారత్‌లో తెలంగాణ లేదా...?

తెలంగాణపై కేంద్రం వివక్ష చూపింది

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్



నవతెలంగాణ-భువనగిరి

వికసిత భారత్ లో తెలంగాణ రాష్ట్రం లేదా అని, తెలంగాణ రాష్ట్రంపై కేంద్రం తీవ్ర వివక్ష చూపిందని, పునర్విభజన చట్టం ఆంధ్రాకు ఏ విధంగా వర్తిస్తుందో తెలంగాణ రాష్ట్రానికి కూడా అదే విధంగా వర్తిస్తుంది.మంగళవారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్లో రాష్ట్రానికి నిధుల కేటాయింపు చేయకపోవడం, బయ్యారం స్టీల్ ప్లాంట్ ప్రస్తావన లేకపోవడం, కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీకి నిధులు కేటాయించలేకపోవడం విడ్డూరంగా ఉంది.పాలమూరు ఎత్తిపోతల పథకం నిధులు ఇవ్వకపోగ , మూసి రివర్ ఫ్రంట్‌కు నిధులు కేటాయించలేదు.బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగింది. తెలంగాణ రాష్ట్రం నుంచి 8 మంది బిజెపి ఎంపీలు గెలిచిన కేంద్రం బడ్జెట్ లో తెలంగాణ పై పూర్తి వివక్షత ప్రదర్శించింది. తెలంగాణ రాష్ట్రం నుండి గెలిచిన 8మంది ఎంపీలు తెలంగాణకు రావాల్సిన నిధులపై ఏం మాట్లాడతారో ఏం సమాధానం చెప్తారు చూడాలని, ప్రజలందరూ బడ్జెట్‌పై ప్రశ్నించాలి.కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌ను మళ్లీ పునసమీక్షించాలి.కేంద్రం వివక్షపూరిత ధోరణి వల్ల తెలంగాణకు నిధులు కేటాయింపు జరగలేదు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తి నిరాశకు గురిచేసి రాష్ట్రానికి అన్యాయం చేసింది.

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రం పట్ల వివక్ష

ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



నవతెలంగాణ-ఆలేరుటౌన్

కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి వివక్ష చూపారు. రాష్ట్రం నుండి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి రాష్ట్రానికి నిధులు తేలేకపోయారు. ఎందుకు బాధ్యత వహిస్తూ తెలంగాణ రాష్ట్రం నుండి కేంద్ర మంత్రులుగా బాధ్యతలు చేపట్టిన కిషన్ రెడ్డి బండి సంజయ్ రాజీనామా చేయాలి.కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు మొండిచేయి చూపారని రాష్ట్రానికి పెద్దగా నిధులు కేటాయించపోవడం పై తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క ఢిల్లీ వెళ్లి మోదీని నిధులు కేటాయించాలని అడిగినా మోడీ సర్కారు తెలంగాణపై దయ చూపలేదు. బడ్జెట్ లో రాష్ట్ర ప్రాజెక్ట్ లకు మొండి చేయి చూపిందని, కేంద్రం తెలంగాణా పై వివక్ష చూపుతుంది. రాష్ట్రం లో ఎనిమిది మంది బీజేపీ ఎంపీ లు ఉన్నా, తెలంగాణాకు బడ్జెట్ కేటాయించకపోవడం పై ఎందుకు నోరు మెదపడం లేదని అన్నారు. తెలంగాణా పై బీజేపీ ఎంపీలకు ప్రేమ ఉంటే కేంద్రం తో కొట్లాడి తెలంగాణా కు నిధులు తేవాలని కోరారు.లేకపోతే రాజీనామా చేయాలన్నారు, మిత్రపక్షం ఆంధ్రప్రదేశ్‌కు బడ్జెట్‌లో నిధులు మళ్లింపుకుంటుంటే మన రాష్ట్ర బీజేపీ ఎంపీలు అసలు ఏమి పట్టించుకుంటున్నారో తెలియడం లేదు

మరోసారి రైతులను మోసం చేసిన కేంద్ర ప్రభుత్వం

రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి

మాటూరి బాలరాజుగౌడ్



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

2024-25 సంవత్సరానికి పార్లమెంట్‌లో ఈ రోజు ప్రవేశ పెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్ రైతులను, వ్యవసాయరంగాన్ని పూర్తిగా మోసం చేసే విధంగా ఉంది. వ్యవసాయరంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు పూనుకున్నది. రైతు వ్యతిరేకంగా ఉన్న ఈ బడ్జెట్‌ను సవరించాలి. కేంద్ర ప్రభుత్వ మోసపూరిత వైఖర్ని నిరసిస్తూ జిల్లావ్యాప్తంగా రైతులు నిరసనలు తెలియజేయాలి.రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చేందుకు ఈ బడ్జెట్ పూనుకోలేదని, పైగా ఎరువులకు ఇస్తున్న సబ్సిడీలో కోత పెట్టేందుకు పూనుకున్నది. 14 వ్యవసాయ ఉత్పత్తుల మద్దతు ధరలను పెంచామని ఆర్థిక మంత్రి ప్రకటించారని, స్వామినాథన్ కమీటి సిఫార్సుల ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి 50 శాతం కలిపి మద్దతు ధర నిర్ణయించాలి. సహకార రంగాన్ని బడా కార్పోరేట్లకు కట్టబెట్టేందుకు ప్రయత్నం, ఆహార సబ్సిడీగానీ, వడ్డీమాఫీ పథకానికి గానీ, వ్యవసాయ పరిశోధనలకు గానీ, పెరిగిన బడ్జెట్‌కు అనుగుణంగా కూడా నిధులు పెంచలేదు.



ఎంజీయూ డిగ్రీ పరీక్ష ఫలితాల్లో 10/10 సాధించిన నలంద విద్యార్థిని

నవతెలంగాణ-చౌటుప్పల్

ఎంజీయూ ప్రకటించిన డిగ్రీ పరీక్ష ఫలితాల్లో చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాల విద్యార్థిని తొర్పునూరి మాధురి 10/10 సాధించి ప్రభంజనం చాటింది. మంగళవారం కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో 10/10 సాధించిన మాధురిని కళాశాల చైర్మన్ బత్తుల శంకర్, డైరెక్టర్లు, అధ్యాపకులు అభినందించారు. అనంతరం శంకర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే 10/10 అలవోకగా సాధించగలుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వల్లమల రాజశేఖర్, ప్రిన్సిపాల్ పోలు విష్ణుకుమార్, డైరెక్టర్లు వాలుగొండ శ్రీనివాస్, చిలివేరు దుర్గయ్య, కట్టెల లింగస్వామి, అధ్యాపకులు శీనప్ప, నాగలక్ష్మి రాములు, లింగయ్య, మహేశ్, చంద్రశేఖర్, శివప్రసాద్, శంకర్, మాధవి, యాదగిరి, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చింతల శివ, లావుడియా రాజు హాజరై, మాట్లాడారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అని చెప్పుకొని మేము అధికారంలో వస్తే వెంటనే స్కాలర్షిప్ ఫీజులు విడుదల చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిందన్నారు. రాష్ట్రంలో విద్య శాఖ మంత్రి లేకపోవడంతో విద్యాశాఖ నిర్లక్ష్యానికి గురవుతుందని,వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించాలని కోరారు. స్కాలర్షిప్ల కోసం ప్రైవేట్ కాలేజీలో సర్టిఫికెట్లు రోజుల తరబడి వెళ న్నారన్నారు.స్కాలర్‌షిప్‌లు రాక చదువులు మధ్యలో ఆపేస్తున్నారు సర్టిఫికెట్ల కోసం రోజులు తిరిగిన ఇచ్చే పరిస్థితి లేదన్నారు.రాష్ట్రంలో వెంటనే నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని, రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల హామీగానే మిగిలిపోయిందని, చౌటుప్పల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు కుక్కుట్ల శివాని, జిల్లా ఉపాధ్యక్షులు, వేముల నాగరాజు కాసుల నరేష్,సహాయ కార్యదర్శి ఈర్ల రాహుల్, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్,ఉదయ్,భవ్య ఉదయ్,కార్తీక్,నేహాల్, భవాని,శంకర్ పాల్గొన్నారు.

పోరాటాల చరిత్ర ఎర్రజెండాదే

- సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు బొంతల రామచంద్రారెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

పోరాటాల చరిత్ర ఎర్రజెండా పార్టీలదేనని సీపీఐ(ఎం) సీనియర్ రాష్ట్ర నాయకులు బొంతల చంద్రారెడ్డి అన్నారు.మంగళవారం మండలంలోని పుట్టపాక గ్రామంలో నిర్వహించిన అమరుల యాదిలో ఆత్మీయసభలో ఆయన మాట్లాడారు.దేశ విముక్తి కోసం అనేక త్యాగాలు చేసిన పేదల పక్షాన నిలబడి అనునిత్యం పోరాటాలు నిర్వహిస్తూ,ముందు నిలిచిన ఎర్రజెండా అమరవీరుల స్ఫూర్తిని ఎప్పటికీ పార్టీ మరవదన్నారు.పుట్టపాక గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) నాయకులు మర్రి నర్సిరెడ్డి,సుక్క అబ్బయ్యనడికుడి శంకరయ్యనడికుడి శంకరయ్య ప్రజల కోసం ప్రాణాలు త్యాగం చేసినట్లు గుర్తు చేశారు.అమరుల త్యాగాలు ఎప్పటికీ వృథా కావన్నారు.పేద ప్రజల పక్షాన భూ పోరాటాలు నిర్వహించిన చరిత్ర కేవలం ఎర్రజెండా పార్టీకే సాధ్యమైందన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మలవీరారెడ్డి, సీనియర్ నాయకులు సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా



కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి, మండల కార్యదర్శి దొడ యాదిరెడ్డి,జిల్లా కమిటీ నాయకులు బూరుగు కృష్ణారెడ్డి, మాజీ మండల కార్యదర్శి దొంతగోని పెద్దలు, ఐతరాజు గాలయ్య డివిజన్ నాయకులు ఎండి పాషా, నాయకులు బండారు నరసింహ,చౌటుప్పల్ మండల కార్యదర్శి గంగాదేవి సైదులు,లాలయ్య గాజుల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-బొమ్మలరామారం

గ్రామపంచాయతీలలో కొనసాగుతున్న ప్రత్యేక అధికారుల పాలనలలో సమస్యలు పెద్దఎత్తున పేరుకుపోయాయని, వాటిని పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు డిమాండ్ చేశారు.మండల పరిధిలోని మర్యాల గ్రామంలో జలాల్‌పూర్, బోయినపల్లి, రంగాపురం, తూముకుంట, కంచల్ తండా, గోవింద్‌తండా, నాగినేనిపల్లి, మేడిపల్లి, గ్రామాలలో సీపీఐ(ఎం)పోరుబాట కార్యక్ర మంలో గుర్తించిన సమస్యల పరిష్కారం కోసం గ్రామ సెక్రెటరీ . రామాంజనేయరెడ్డికి వినతిపత్రం



అందజేశారు.ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ గత ఫిబ్రవరి నుండి సర్పంచ్ పాలన ముగిసి ప్రత్యేక అధికారుల పాలన వచ్చిన తర్వాత గ్రామాలలో సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ఎవర్ని అడగాలో అర్థం కాని పరిస్థితి నెలకొందన్నారు. గ్రామాలలో రోజురోజుకు మురికి కాలువలు, వీధిలైట్లు, మంచినీళ్ల సమస్యలు పెరుగుతున్నాయని వాటిని తక్షణం పరిష్కారం చేయాలని అధికారులను డిమాండ్ చేశారు. గ్రామంలో లింక్ రోడ్ల సమస్య ఉందని, సమస్యను పరిష్కరించాలనికోరారు.ఇటీవల ధ్వంసమైన బీటీరోడ్లకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు.దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి ర్యాకలశ్రీశైలం, గ్రామ శాఖ కార్యదర్శి ముద్దమధు, ప్యారారం వెంకటేశ్, సంగి బాలయ్య, దేవేందర్, సంగి శంకరయ్య, సిపతి రామయ్య ,నల్లగొండ వెంకటయ్య, పొట్ట భాస్కర్, దేశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని రాస్తారోకో

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ నుండి వలిగొండకు వెళ్లే రోడ్డుపై అకాల వర్షాలకు పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, తక్షణమే రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్‌చేస్తూ డీవైఎఫ్ఐ మండలకమిటీ ఆధ్వర్యంలో మంగళవారం గుంతలుగా ఏర్పడిన రోడ్డును సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డుపై రాస్తారోకో చేశారు. అనంతరం సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధుకృష్ణ మాట్లాడారు. వలిగొండ రోడ్డు గుంతలమయంగా మారడంతో నిత్యం రోడ్డు ప్రమాదాలు జరిగి వాహనదారులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చౌటుప్పల్‌కు పనిరీత్యా ప్రజలు, ద్విచక్ర వాహనదారులు వందలాది మంది వచ్చి వెళ్లే సమ యంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సంబంధిత అధి కారులు స్పందించి రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలం సంఘీభావం తెలిపారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలోని అధికారి శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో



చిన్నకొండూరు మాజీ ఎంపీటీసీ చెన్నబోయిన వెంకటేశం, నాయకులు యానాల రాజ శేఖర్‌రెడ్డి, ఉష్కాగుల రమేశ్, పల్లె అనిల్‌కుమార్, ముప్పిడి పాండు, పల్లె రమేశ్, అందె శివశంకర్, బొంగు గణేశ్ పాల్గొన్నారు.

పేదల స్థలాలను కబ్జా చేస్తున్న వారిపై చర్య తీసుకోవాలని వినతి

నవతెలంగాణ-రాజపేట

తాము కొనుగోలు చేసిన ప్లాట్ల స్థలంలో జెల్ల శ్రీనివాస్, ఓరుగంటి యాదగిరి అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకొని ప్లాట్ల హద్దు రాళ్ళను తొలగించి, కబ్జా స్థలాలను ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపిస్తూ మండలంలోని భేగంపేట గ్రామపరిధిలోని బీసీకాలనీవాసులు మంగళవారం అదనపుకలెక్టర్ బెన్‌షాలోమ్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పలువురు బీసీకాలనీవాసులు మాట్లాడుతూ సర్వేనెంబర్ 168లో 3.30 ఎకరాల భూమిని భేగంపేట గ్రామానికి చెందిన ఓరుగంటి గాలయ్య 1982లో 66 కుటుంబాలకు 150 గజాల చొప్పున నాలుగవ తేదీ డిసెంబర్ 1995లో ప్రొసీడింగ్ నెంబర్ 2877 / 1995 ప్రకారం సర్టిఫికెట్లు జారీ చేశారని వివరించారు.అప్పటినుండి తాము కబ్జాలో ఉంటున్నామని, కాలనీ స్థలంలో వాటర్‌ట్యాంక్ నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు.అధిక సంఖ్యలో ఇల్లు కట్టుకోగా



ఆర్థిక పరిస్థితి బాగాలేక కొందరు గుడిసెలు వేసుకున్నారని మరికొందరు హద్దురాళ్లతోనే ఆగిపోయారని చెప్పారు. కాగా ఖాళీస్థలాన్ని సమీపపొలానికి సంబంధించిన జెల్ల శ్రీనివాస్ ,ఓరుగంటి యాదగిరి స్థలం కొన్నామని చెబుతూ హద్దురాళ్లను,గుడిసెలను తొలగించి ఖాళీ స్థలంలోని చెట్లను కూడా తొలగించి సేద్యం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు.ఇదేంటని ప్రశ్నిస్తే తమకు పాస్ పుస్తకాలు వచ్చాయని, రిజిస్ట్రేషన్ చేసుకున్నామని, అడ్డువస్తే చంపేస్తానని బెదిరిస్తున్నట్లు తెలిపారు. తప్పుడు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిపై చట్టారీత్యా చర్యలు తీసుకొని తమ ప్లాట్లు తమకు ఇప్పించి న్యాయం చేయాలని బాధితులు కోరారు.

పేరుకుపోయిన ప్రజా సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రత్యేక అధికారుల పాలనలో ఆలేరు మండలంలోని గ్రామాలలో పేరుకుపోయిన ప్రజా సమస్యలు పరిష్కరించాలని,సీపీఐఎంఆలేరు మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ డిమాండ్ చేశారు.ఆలేరు మండలంలోని శర్బానాపురం ,తూర్పు గూడెం, గొలనుకొండ గ్రామాలలో మంగళవారం సీపీఐ(ఎం) పోరుబాట కార్యక్రమంలో భాగంగా గ్రామాలను సందర్శించారు..శర్బానాపురం గ్రామంలో 3 వ వార్డులో మురికి కాలువ నిర్మాణం చేపట్టాలని, శర్బనాపురం , కొల్లూరు రోడ్డు మరమ్మతు పనులు చేపట్టాలని కోరారు. , గ్రామంలో ఇండ్ల పై నుండి వెళుతున్న 33/11 కేవీ విద్యుత్ వైర్లను మార్చాలని కోరారు.తూర్పు గూడెం గ్రామంలో 6 వ వార్డులో మురికి కాలువల నిర్మాణం చేయాలని, తూర్పుగూడెం మాటూరు మట్టి రోడ్డునుబాగు చేయాలని, తూర్పు గూడెం, కొల్లూరు మట్టి రోడ్డు ను బి టీ రోడ్డు నిర్మానం చేయాలని, గోలనుకొండ గ్రామంలో 5,6,8 వార్డులలో మురికి కాలువలు నిర్మాణం చేయాలని, గొలను కొండ , తూర్పు గూడెం మట్టిరోడ్డుకు మరమత్తులు చేయాలని కోరారు.అనంతారం, గోలనుకొండ రోడ్డు బాగు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో రోజురోజుకు కోతుల, కుక్కల బెడదను నివారించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు సూద గాని సత్య రాజయ్య, కారే రాజు, బుగ్గ ఎర్రయ్య, నరేందర్, లక్ష్మి, చంద్రకళ, సంగి రాజు,అందే అంజయ్య, యాదమ్మ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు



ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-అడ్డగూడూరు

మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి, టపాకాయలు కాల్చి పెద్దఎత్తున నినాదాలు చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వల్లంబట్ల రవీందర్రావు, నిమ్మనగోటిజోజి, గూడెపు పాండు, మత్యాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పూలపల్లి సోమిరెడ్డి, బీసీసెల్ మండల అధ్యక్షుడు నాగులపల్లి రమేష్, ముస్కు బిక్షం రెడ్డి, మెడబోయిన శ్రీను, మంద రామచంద్రు, మహిళ నాయకురాలు పనుమటి దుర్గ, రవీంద్రాచారి, చిప్పలపల్లి పరుశరాం, రాచకొండ శ్రీను, యూత్ కాంగ్రెస్ నాయకులు చేడే మహేందర్, కప్పల రాజేష్, గూడెపు నాగరాజు, చేడే అంబేద్కర్, మారిశెట్టి మల్లేష్, పాల్గొన్నారు.

రాజపేట: మండల కేంద్రంలో ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని పార్టీ కార్యాలయం వద్ద



తుర్కపల్లిలో...

బాణాసంచా కాల్చి కాంగ్రెస్ మండల అధ్యక్షులు నమిల మహేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో యువజన విభాగం అధ్యక్షులు



భువనగిరిలో..

ఇంజనరేష్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్, రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, నమిల కేదారిగౌడ్ , గౌరభక్కులు, రాంగళ్ళ శ్రీను, మోత్కుపల్లి ప్రవీణ్, రేగు సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు పండ్లు పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్టల బాలరాజ్, యాదాద్రి జిల్లా సేవాదళ్ జిల్లా అధ్యక్షులు సామల రవీందర్, టౌన్ సేవాదళ్ అధ్యక్షుడు ప్రకాష్ ఠాగూర్‌రాజు, కాంగ్రెస్ మండల కార్యదర్శి తోటకూరి పాండుయాదవ్ బోనగిరి ముద్ర దాస్, సంఘం అధ్యక్షులు బోయిన్‌బాలయ్య పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండలకేంద్రంలో కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీ జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ ధనావత్ శంకర్‌నాయక్,డీసీసీ ఉపాధ్యక్షుడు ఎలుగాల రాజయ్య,జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు వెంకటేశ్, మండల ఉపాధ్యక్షుడు భూక్య రాజారామ్ నాయక్,మహిళాశాఖ అధ్యక్షురాలు చైతన్య,రుస్తాపూర్ మాజీ ఎంపీటీసీ ధనావత్ మోహన్‌బాబు,ఎన్ఎస్‌యూఐ ఆలేరు నియోజకవర్గ అధ్యక్షులు నిఖిల్‌గౌడ్,మండల బీసీ సెల్ అధ్యక్షులు రామగోని వెంకటేష్‌గౌడ్,ఎస్టీ సెల్ అధ్యక్షులు పట్టునాయక్,మండల నాయకులు మహిపాల్‌రెడ్డి,మహేందర్‌రెడ్డి,సోమల వెంకటేష్, యూత్ నాయకులు బానోత్ వినోద్ నాయక్ పాల్గొన్నారు.

రామన్నపేట: భువనగిరి ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డిని కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షురాలు గాదె శోభారాణి క్రిష్ణ ఢిల్లీలోని తన క్యాంపు కార్యాలయంలో కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. రామన్నపేట మండల ప్రజా సమస్యలను ఈ సందర్భంగా ఎంపికి వివరిచ్చినట్లు గాదె శోభారాణి ఈ సందర్భంగా విలేకర్లకు తెలిపారు.

కాంగ్రెస్ పట్టణ ఆధ్వర్యంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, మండల కాంగ్రెస్ నాయకులు గోదాసు పృథ్వీరాజ్, ఆకవరపు మధుబాబు, మొహమ్మద్ నాసర్, మొహమ్మద్ రెహాన్, మొహమ్మద్ అక్రం, రామిణి రమేష్, కొత్త పల్లి అబ్రహం కుమార్, సాల్వేర్ లింగం, కోట సుధాకర్, కొమ్ము శేఖర్, గోదాసు శీను, గురుకు శివ, ఆవుల నరసింహ, సత్య ప్రకాష్, పల్లపు రవి, మహమ్మద్ రిజ్వాన్, పాల్గొన్నారు.

ఆత్మకూరుఎం: మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,మాజీ ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలంగౌడ్,పీఏసీఎస్ చైర్మెన్ జిల్లాల శేఖర్‌రెడ్డి,నాయకులు జన్నాయికోడెనగేష్, భాషబోయినపాపయ్య, బత్తిని ఉప్పలయ్య, దొంతరబోయిన భాస్కర్, ముద్దసాని సిద్ధులు, పరకాలఅంజయ్య, పోతగాని మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి కలెక్టరేట్ : భువనగిరి మండలంలో రామకృష్ణపురం గ్రామంలో చామల యువసేన నాయకులు హీరేకర్ శ్రీను ఆధ్వర్యంలో ఎంపీ జన్మదిన వేడుకలు మహిళా రైతులు, వ్యవసాయ క్షేత్రం వద్ద ఘనంగా కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్,సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్, యూత్ కాంగ్రెస్ నాయకులు పుట్ట గిరీష్‌కుమార్ గౌడ్, బోయిన బాలయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు నర్సింగరావు, సుబ్బు సిద్ధులు, పన్నాల మల్లికార్జున్‌రెడ్డి, సేవాలాల్ జిల్లా అధ్యక్షులు సామల రవీందర్, గోపె ఎల్లయ్య, నరసింహ, శ్రీను, సురేష్, ఎల్లారెడ్డి, మహిళా కూలీలు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో ప్రథమస్థానంలో నిలిచిన ఆలేరు ఆణిముత్యాలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

హైదరాబాద్ కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండో స్టేడియంలో జరిగిన ఫస్ట్ ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్ 2024 కరాటే, కుంఫు, బ్రైక్వాండో ఈవెంట్స్ లో ఇంటర్నేషనల్ కరాటే పోటీలో ఆలేరు మండలంలోని ,ఆలేరు పట్టణానికి చెందిన విద్యార్థులు, ముగ్గురు గోల్డ్ మెడల్ ఎం హరిత శ్రీ,బి. భావన, జీ తేజస్‌రెడ్డి విజేతలుగా నిలిచారు.సెకండ్‌ప్లేస్ సిల్వర్ మెడల్ ఇద్దరూ సమీర్ రహెమాన్, మనోజ్ విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆలేరు సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకట్రశ్రీను మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు , ఆత్మ రక్షణ కోసం కరాటే కూడా అవసరమన్నారు.వీరికి శిక్షణ ఇచ్చిన మాస్టర్ దర్శనం క్రాంతికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ పోటీలో ఇతర దేశాల నుండి దాదాపుగా 2000 మంది ఈ పోటీలో పాల్గొన్నట్లు మాస్టర్ క్రాంతి తెలిపారు.



నందనం టూ సిరివేణికుంట గ్రామల మధ్య బిడ్జి నిర్మాణం చేపట్టాలి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

నందనం గ్రామం నుండి సిరివేణికుంటకు వెళ్లె దారిలో అసంపూర్తిగా ఉన్న బిడ్జిని వెంటనే ప్రారంభించాలని, చెరువు కింద ఉన్నటువంటి రైతులకు ఉపయోగపడే దారిలో పెరిగిన కంపచెట్లను తొలగించి దారిని ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దయ్యా నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం నందనం గ్రామ పంచాయతీ సెక్రెటరీకి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. గ్రామంలో చాలామంది నిరుపేదలకు ఇండ్లు లేక ఉన్నారని, ప్రభుత్వం ఇండ్లు లేని పేదలందరికీ ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని కోరారు. గ్రామంలో దోమలు నివారణకు ఫాగింగ్ చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కొండాపురం యాదగిరి, అబ్దుల్లాపురం వెంకటేష్,కొల్లూరి సిద్ధిరాజు, లక్ష్మారెడ్డి, సురుపంగప్రకాష్ పాల్గొన్నారు.



ఉచిత మెగా వైద్యశిబిరం

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

అమరవీరుల 25వ వర్ధంతి సందర్భంగా మండలంలోని పుట్టపాకలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ,మర్రి నర్సిరెడ్డి స్మారక ట్రస్ట్ ఆద్వర్యంలో యశోద హాస్పిటల్స్ హైదరాబాద్ వారి సహకారంతో మంగళవారం మండలంలోని పుట్టపాక గ్రామంలో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు.ఈ వైద్య శిబిరాన్ని రైతు సంఘం రాష్ట్ర సీనియర్ నాయకులు బొంతల చంద్రారెడ్డి,ఎంఎస్ఆర్ ఛైర్మెన్ మర్రి వసంత నర్సిరెడ్డి,ఐఎంఎ జిల్లా అధ్యక్షులు ఏ.పుల్లారావుతో కలిసి ప్రారంభించారు.అమరవీరుల జ్ఞాపకార్థం పుట్టపాకలో ప్రతి సంవత్సరం రక్తదాన శిబిరాలు,వినాయక ఉచిత విగ్రహాల పంపిణీ, స్కూల్ పిల్లలకు పుస్తకాల పంపిణీ, ఆగస్టు 15 సందర్భంగా స్కూల్ విద్యార్థులకు బహుమతుల ప్రదానం,మహిళలకు ముగ్గులపోటీలు వంటి అనేక స్వచ్ఛంద సేవలు చేస్తున్న ట్రస్ట్‌ను ఈ సందర్భంగా కొనియాడారు. భవిష్యత్ లో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవలు ట్రస్ట్ ఆధ్వర్యంలో చేస్తామని ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.ఈ వైద్య శిబిరంలో యశోద హాస్పిటల్స్‌కు చెందిన డాక్టర్లు గుండెకు, గైనిక్, ఆర్థోపెడిక్, జనరల్ ఫిజిషియన్ కంటికి సంబంధించిన సేవలను అందించారు.ఈ శిబిరంలో 265 మంది పుట్టపాక ప్రజలు వివిధ రకాలసేవలను వినియోగించుకున్నారు.ఈ వైద్య శిబిరంలో సీఐటీయూ జిల్లా నాయకులు దోనూరి నర్సిరెడ్డి,రైతు సంఘం సీనియర్ నాయకులు సుర్కంటి శ్రీనివాసరెడ్డి,గ్రామ పెద్దలు దొంతగాని పెద్దులు, సీనియర్ జర్నలిస్టు మర్రి మహేందర్‌రెడ్డి,ట్రస్ట్ కోశాధికారి మర్రి మనోహర్‌రెడ్డి,నాయకులు ఐతరాజు గాలయ్య,వర్కాల చంద్రశేఖర్,నాయకులు దొంతగాని అమరేందర్,నడికుడి నరసింహ, కొత్త శ్రీకాంత్, పిట్ట రామచంద్రం, వంగూరి సాయికిరణ్, శివసెట్టి లాలయ్య తదితరులు పాల్గొన్నారు.



మా భూములను రక్షించాలి

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుకు బాధిత రైతుల వినతి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మా సాగు భూముల్లో పోలీసు శిక్షణా కేంద్రం ఏర్పాటు చేయకుండా మీరే రక్షించాలని కోరుతూ మంగళవారం బాధిత రైతులు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు వినతిపత్రం అందజేశారు.మండల కేంద్రంలోని 255 సర్వే నెంబర్లో సుమారుగా 130 మంది రైతులను భూములను సాగు చేసుకుంటూ కుటుంబాలను పోషించు కుంటున్నామన్నారు. రెవెన్యూ మఅధికారులు మాత్రం కేవలం 15 మంది మాత్రమే కబ్జాలో ఉన్నట్టు తప్పుడు రిపోర్టులు ఇచ్చినట్లు బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.70 ఏళ్లగా ఇదే భూములను నమ్ముకుని జీవిస్తున్న మా భూముల్లో పోలీసు శిక్షణ శిబిరం ఏర్పాటయితే తీవ్ర నష్టం వాటిల్లుతుందని సాంబశివరావు ముందు ఆవేదన వెళ్లిపోచుకున్నారు.పోలీసు శిక్షణ శిబిరాన్ని మరోచోటికి మార్పించాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ పోలీసు శిక్షణ శిబిరాన్ని మరోచోటకు మార్పించేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఆ పార్టీ జిల్లా నాయకులు బచ్చనగాని గాలయ్య, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్,సహాయ కార్యదర్శి సిలివేరు అంజయ్య,బాధిత రైతులు సిలువేరు వీరేశం,సిలువేరు అంజయ్య, మెగావత్ నరసింహ,బానోతు బాలకృష్ణ తదితరులు ఉన్నారు.



రోడ్డు ప్రమాదంలో సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్ మృతి

నవతెలంగాణ కోదాడరూరల్

రోడ్డు ప్రమాదంలో ఓ సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్ మృతి చెందిన ఘటన పట్టణ పరిధిలోని హుజూర్నగర్ బైపాస్ 65వ నెంబర్ జాతీయ రహదారిపై మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన, చింతా రాజు(23) సీఆర్పిఎఫ్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్నాడు. పట్టణంలోని ఉత్తం పద్మావతి కాలనీలో తన సొంత ఇల్లు నిర్మించుకుంటున్న క్రమంలో ఇంటికి వాటర్ కొట్టేందుకు వెళ్లి ద్విచక్ర వాహనంపై తిరిగి గాంధీనగర్‌కు వస్తున్న క్రమంలో హైదరాబాద్ నుండి విజయవాడ వైపు వెళు న్న కారు వెనుక నుండి ఢీకొట్టడంతో రాజు అక్కడికక్కడే మృతి చెందాడు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పట్టణ పోలీసులు, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుని తండ్రి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ ఎస్ఐ రంజిత్ రెడ్డి తెలిపారు.



శ్మశాన వాటికకు స్థలం కోసం కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ కోదాడరూరల్

పట్టణంలో క్రిస్టియన్ శ్మశాన వాటిక స్థలం కోసం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌కు నియోజకవర్గం అధ్యక్షులు రెవ డా వి యేసయ్య పాస్టర్ మంగళవారం వినతిపత్రం అందించారు. ఎవరైనా మరణిస్తే సరైన రీతిగా పాతి పెట్టడానికి స్థలం లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. వారివెంట అసోసియేషన్ నాయకులు వి శ్రీనివాస గౌడ్, టౌన్ అధ్యక్షులు ప్రభుదాస్ పాల్గొన్నారు.

ఇద్దరు పోలీసుల సస్పెన్షన్

నవతెలంగాణ-గరిడేపల్లి

విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇద్దరు కానిస్టేబుళ్లను జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ సస్పెండ్ చేసినట్టు సమాచారం. ఇటీవల బ్యాటరీలు, మోటార్లు దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో అనుమానితులను గరిడేపల్లి పోలీస్ స్టేషన్లకు తీసుకురాగా వారిలో ఒకరు పోలీసుల కన్నుగప్పి పరారయ్యాడు. రెండురోజుల్లో పోలీసులు వెతికి పరారయిన నిందితున్ని పట్టుకొచ్చారు. సదరు వ్యక్తి బ్యాటరీలు దొంగతనం చేసే వ్యక్తిగా గుర్తించి కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపారు. అయినప్పటికి నిందితుడు పరారు కావటాన్ని సీరియస్‌గా తీసుకున్న ఉన్నతాధికారులు క్రమశిక్షణారాహిత్యం కింద ఆసమయంలో విధుల్లో ఉన్న హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, కానిస్టేబుల్ బత్తిని శ్రీనివాస్‌లపై సస్పెన్షన్ వేటు వేశారు.

జీపీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- వేతనాల పెంపు పర్మినెంట్‌కు ఈ బడ్జెట్‌లోనే ప్రకటన చేయాలి
- గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చినపాక లక్ష్మీనారాయణ



నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

గ్రామపంచాయతీ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని, వేతనాల పెంపు, పర్మినెంట్ కు ఈ బడ్జెట్ శాసనసభ సమావేశాల్లోనే ప్రకటన చేయాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని కోరారు.మంగళవారం దొడ్డి కొమరయ్య భవన్ లో గ్రామపంచాయతీ కార్మికుల జిల్లా విస్తృత సమావేశం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పోతపాక వినోద్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే తమ కష్టాలు పోతాయని కార్మికులు ఆశపడ్డారని కానీ వారి సమస్యలు పరిష్కారం కాకపోగా మరింతగా పెరిగాయని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వానికి గ్రామపంచాయతీ కార్మికుల పైన ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా మల్టీపర్పస్ వర్కర్స్ తో సంబంధం లేకుండా అందరికీ వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరారు. కార్మికుల ఉద్యోగ భద్రతకు ముప్పుగా ఉన్న మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కనీస వేతనాలు చెల్లించాలని అర్హత కలిగిన కార్మికులను పర్మినెంట్ చేయాలని, ప్రమాద బీమా 10 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు., బిల్ కలెక్టర్, కారోబార్లకు ప్రత్యేక హోదా కల్పించాలని కోరారు.నల్గొండ జిల్లాలో కార్మికులను తొలగిస్తామని భయభ్రాంతులకు గురి చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా నాయకులు పెంజర్ల సైదులు, పోలే సత్యనారాయణ, యూనియన్ జిల్లా నాయకులు ఎన్. నరసింహ, జి.ఆశీర్వాదం,పి. సర్వయ్య, మంద ఎల్లయ్య, ఏ. కోటయ్య, ఊరేప్రభాకర్, ఏర్పుల సైదులు, యాదమ్మ,నాంపల్లి నరేష్, కాసర్ల స్వప్న, వడ్డే గాని యాదయ్య, సుధాకర్, రామలింగయ్య, కొండేటి నరసయ్య ఆంజనేయులు ,తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుల సంక్షేమానికి రూ.5వేలకోట్లు కేటాయించాలి

నవతెలంగాణ-ఆత్మకూరుఎం

రాష్ట్రంలో ఉన్న 5 లక్షల గౌడ,గీత కార్మిక కుటుంబాల అభివృద్ధికి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం 5000 కోట్ల రూపాయల నిధులను కేటాయించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు కోరారు.మంగళవారం మండలకేంద్రంలోని గౌడసంఘం కార్యాలయంలో మండల గౌరవ అధ్యక్షులు గడ్డం దశరథ అధ్యక్షతన మండల కమిటీ సమావేశంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గీత కార్మికుడికి మోటార్ బైక్‌ను, ప్రతి సొసైటీకి 5 ఎకరాల భూమి, కల్లుగీత వృత్తిలో ప్రమాదాల గురవుతున్న గీత కార్మికుల ఎక్స్ గ్రేషియాలను ఐదు లక్షల రూపాయల నుంచి 10 లక్షలు రూపాయలకు పెంచాలని కోరారు. నందనంలో నీరా ఉత్పత్తి కేంద్రానికి నిధులు కేటాయించి పనులను పూర్తి చేసి ప్రారంభించాలని కోరారు. అనంతరం స్థానిక మాజీ మండల పరిషత్ అధ్యక్షురాలు తండ మంగమ్మ శ్రీశైలంగౌడ్‌ను కల్లు గీత కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి చెరుకు మల్లేష్,మండల గౌరవ అధ్యక్షులు గడ్డం దశరథ ,మండల ప్రధాన కార్యదర్శి పరకాల అంజయ్య, మండల కోశాధికారి పంజాలనర్సయ్య, మండల నాయకులు నాతి రాజు,పంజాల సత్తయ్య, కోలరాములు,ముద్దసాని శంకరయ్య, దంతూరి యాదగిరి, పంజాలస్వామి, దంతూరి ఎల్లయ్య, లగ్గాని లక్ష్మీనారాయణ,చెరుకు మల్లేశం, మోగులగాని అంజయ్య, సుధగాని మల్లేశం,బత్తిని నరేష్, నూనెముంతల భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



'ఇంటింటా ఇన్నోవేటర్‌లో భాగస్వాములు కావాలి'

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యం కావాలని, ఆయా గ్రామాల్లో సమస్యలకు పరిష్కారం కనుగొనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా మేనేజర్ గఫ్ఫార్ మహమ్మద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతన ఆలోచనలు, ఆవిష్కరణలకు మంచి వేదిక ఇన్నోవేటర్ అని తెలిపారు. ఉత్తమమైన వాటిని ఎంపిక చేసి స్వాతంత్ర దినోత్సవం రోజున ప్రశంసాపత్రాలు, బహుమతులను అందజేస్తారు అని తెలిపారు.

యూనివర్సిటీ విజేత జాగృతి

నవతెలంగాణ-భువనగిరి

మహాత్మాగాంధీయూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ 2,4,6 సెమిస్టర్‌ఫలితాలలో జాగృతి కళాశాల విద్యార్థినీ,విద్యార్థులు అత్యధికంగా అత్యుత్తమ ఫలితాలు సాధించి యూనివర్సిటీ విజేతగా నిలిచి మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా జాగృతి కళాశాల ప్రిన్సిపాల్ బి.సూర్యనారాయణరెడ్డి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. డిగ్రీ 2,4,6 సెమిస్టర్ ఫలితాలలో 10/10 అత్యుత్త ఫలితాలు సాధించిన మా జాగృతి కళాశాల విద్యార్థులు దస్తారి శ్రావణి4- సేమ్, హీరేకర్ శీతల్ 2 వ సేమ్,అఫ్రీన్ 4వ సేమ్, పాదరాజు యామిని 6 వసేమ్ ,యర్రగుంట్ల దినేష్ 4 వ సేమ్ ధరావత్ శ్రీధర్‌నాయక్ 6 వ సేమ్ మట్టా మనీషా 2 వ సేమ్, పిట్టల మయూరి సింగిరెడ్డి జ్యోతి గౌలికర్ అక్షిత ఉడుత శ్వేత, కొమరాజు చైతన్య నక్కల వర్ష 217 మంది విద్యార్థులు 9.0, అంతకంటే ఎక్కువ గ్రేడ్ పాయింట్లు సాధించారన్నారు.యూనివర్సిటీచరిత్రలోనే అత్యధికంగా బీబీఏ (సీఏ) గ్రూప్‌లో 81.5 శాతం ఫలితాలను సాధించారన్నారు.అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను ప్రిన్సిపాల్ సూర్యనారాయణరెడ్డి ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మణిపాల్‌రెడ్డి అకాడమిక్ కోఆర్డినేటర్ నవీన్, అధ్యాపకులు బాలేశ్వర్, ఎలమరెడ్డి,వేణురెడ్డి, బసవరాజు, శ్రీశ,ఉపేందర్‌రెడ్డి, వెంకటేశ్, వెంకటరమణ, శైలేష్, రాజు పాల్గొన్నారు.



స్మితా సబర్వాల్ క్షమాపణ చెప్పాలి

- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి ప్రియదర్శిని

నవతెలంగాణ-చిట్యాలటౌన్

బాధ్యతాయుతమైన ఐఏఎస్ అధికారి స్మిత సబర్వాల్ వికలాంగుల పట్ల చేసిన అనుచిత వాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని, వికలాంగులకు క్షమాపణ చెప్పాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రియదర్శిని మేడి మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాజ్యాంగ విలువలకి తూట్లు పొడిచే విధంగా స్మిత్ సబర్వాల్ మాట్లా డటం సరికాదని పేర్కొన్నారు. అవకాశాలు కల్పిస్తే ఎవరైనా ఏదైనా సాధించగలం అనే నమ్మకాన్ని రాజ్యాంగం ద్వారా పొందుపరచడం జరిగిందని. ఎందరో వికలాంగులు విభిన్న ప్రతిభను కనబర్చి, చరిత్ర పుటల్లోకి ఎక్కిన సంఘటనలు స్మిత సబర్వాల్ మరవరాదని పేర్కొన్నారు. మీరన్నట్టు నిజంగా బ్యూరోక్రాట్లు అంతే సమర్ధవంతంగా రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు లొంగకుండా పనిచేస్తూ ఉంటే ఇప్పటికే దేశ కరెన్సీ డాలర్ తో సమానంగా ఉండేదని, ఇంత గొప్ప స్థాయిలో ఉన్నవ్యక్తి ఇంత సంకుచితంగా ఆలోచించటం శోచనీయమని పేర్కొన్నారు. వికలాంగుల సమాజానికి స్మిత సబర్వాల్ భేషరతుగా క్షమాపణ చెప్పాలని లేనిచో బీఎస్పీ ఆధ్వర్యంలోఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.



సైబర్‌నేరాలపై అప్రమత్తత అవసరం

నవతెలంగాణ-పెద్దవూర

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని పెద్దవూర ఎస్ఐ వీరబాబు అన్నారు. మంగళవారం మండల కేంద్రం లోని కస్తూరీభాగాంధీ ఉన్నత పాఠశాల లోపోలీస్ జాగృతి కళా బృందం ఆధ్వర్యంలో సైబర్‌నేరాలు, మూఢ నమ్మకాలపై విద్యార్థి నులకు అవగాహనా కార్యక్రమం నిర్వహి ంచారు.శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని చెప్పారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు.యువత గంజాయి, డ్రగ్స్, మాదక ద్రావ్యాలకు దూరంగా వుండాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, పోలీస్ కళాజాత సిబ్బంది,విద్యార్థులు పాసల్గొన్నారు.



ధాన్యం నిల్వలో జాగ్రత్తల అంశాలపై అవగాహనా కార్యక్రమం

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

భువనగిరి మండలంలోని బొల్లెపల్లి రైతువేదికలో మంగళవారం ధాన్యం నిల్వ జాగ్రత్తలు అంశాలపై రైతులకు ఒక్కరోజు అవగాహన, శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఐపీహెచ్ఎం సహాయ సంచాలకులు డా: పి జ్యోతి మాట్లాడుతూ ధాన్యం నిల్వ సమయంలో ఆశించే చీడపీడలు వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు.డబ్ల్యూఆర్‌డీఏ, ఎన్‌డబ్ల్యూఆర్ గురించి, వ్యవసాయ రుణాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. గోదాముల్లో నిల్వ చేసే ధాన్యం పై 4 నుంచి 7 శాతం ఋణం పొందే అవకాశం ఉందన్నారు.తర్వాత మంచిధర వచ్చినపుడు ఆన్‌లైన్ ద్వారా ధాన్యం అమ్ముకోవచ్చన్నారు. ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి.అనిల్‌కుమార్ ప్రస్తుత వరి, పతి పంటలలో చీడ, పీడల నివారణపై రైతుల సందేహాలను నివృత్తి చేశారు. సేద్య విభాగం శాస్త్రవేత్త కే మమత వివిధ వానాకాలం పంటల సాగు, యాజమాన్యం గురించి వివరించారు. శిక్షణా కార్యక్రమం అనంతరం నాగిరెడ్డిపల్లి లోని గిడ్డంగులను సందర్శించి రైతుల సందేహాలకు సమాధానాలను ఇచ్చారు. ఈ కార్యమంలో బొల్లెపల్లి వ్యవసాయ విస్తరణ అధికారి, సతీష్ గారు, బొల్లెపల్లి, సూరపల్లి, సిరివేణికుంట, అనాజిపురం, రెడ్డినాయక్‌తండా, నాగిరెడ్డిపల్లి గ్రామ అభ్యుదయ రైతులు- చెన్న వెంకట్ రెడ్డి, కంచు మల్లయ్య, శంకర్‌గౌడ్ పాల్గొన్నారు.



బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని మొక్కుల చెల్లింపు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి రావాలని కోరుతూ కైలాసపురంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి ఆలేరు, కాచారానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు 108 కొబ్బరికాయలు కొట్టి అమ్మవారి మొక్కు తీర్చు కున్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశ్రమ నిర్వాహకులు డాక్టర్ వంగపల్లి అంజయ్యస్వామి,రాష్ట్ర బీసీ కమిటీ మెంబర్ ఎగ్గిడి శ్రీశైలం, ఎడ్లరాంరెడ్డి, పేరపురాములు, జెట్టి సిద్ధులు, మోరిగాడి దశరథ, కె.మల్లేశ్, శ్రీనివాస్, పల్లె రాజాలు, ఇప్పరాజయ్య సిద్ధిపేట జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సామా ప్రశాంతి పాల్గొన్నారు.



కూతురు చేతిలో మోసపోయాం

- వృద్ధ దంపతుల ఆవేదన

నవతెలంగాణ-తుర్కపల్లి

పేగు తెంచుకున్న కన్న కూతురే మమ్మల్ని మోసం చేసిందని వద్ధ దంపతులు పత్తి మల్లయ్య, శివమలు పేర్కొన్నారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లిలో వారు విలేకర్లతో తమ బాధను వ్యక్తపరిచారు. ప్రస్తుతం తమ కూతురు తుర్కపల్లి మండలం వాసాలవారిలో హెచ్‌ఎంగా పనిచేస్తుందని తెలిపారు. రెండేండ్ల కింద మేము మా కూతురితో కలిసి తిరుపతికి వెళుతున్న సమయంలో మా దగ్గర దాచుకున్న 30 తులాల బంగారాన్ని ఆమెలాకర్‌లో దాచిపెట్టి తిరుపతికి వెళ్లివచ్చామన్నారు. వచ్చిన తర్వాత తమ బంగారం ఇవ్వమని అడిగితే ఇవ్వకుండా నానా ఇబ్బందులకు గురిచేస్తుందని వాపోయారు.ఈ విషయంపై జూన్ 18న పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేశారన్నారు. రైల్వేలో చిన్నపాటి ఉద్యోగం చేసి విరమణ చేశామన్నారు.ప్రస్తుతం పెన్షన్‌తో బతుకుతున్నామని తెలిపారు. విషయాన్ని పెద్దమనుషుల సమక్షంలో తెలిపినా ఇవ్వడం లేదన్నారు.కోర్టు తమకు న్యాయం చేస్తుందని భావిస్తున్నట్టు తెలిపారు.





'మత్తుకు బానిసలు కావొద్దు'

నవతెలంగాణ-రామన్నపేట

మాదకద్రవ్యాలు, గంజాయి, మత్తు పదార్థాలకు అలవాటుపడి యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని ఎస్సై పి.మల్లయ్య సూచించారు. మండలంలోని మునిపంపుల గ్రామంలోని భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలు, గంజాయి, మత్తు పానియాలు, మూఢనమ్మకాల నిర్మూలనలో విద్యార్థులు, యువకుల పాత్రపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సైమాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో యువత మాదకద్రవ్యాలకు వ్యసనపరులుగా మారుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.సైబర్ క్రైంల పట్ల జాగ్రతగా ఉండాలని, అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి ఓటిపి చెప్పమంటే చెప్పవద్దనీ, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. విజ్ఞానదర్శిని వ్యవస్థాపక అధ్యక్షులు తాటి రమేష్ అనంతరం బాబాలు, స్వాములు ప్రజలను ఎలా మోసగిస్తున్నారో మ్యాజిక్ ప్రదర్శన ద్వారా కళ్లకు కట్టినట్టు చూపించారు. మంటలను నోట్లో వేసుకొని మింగడం, నీళ్లను మాయం చేస్తు, కొబ్బరికాయతో ఇంద్రజాలం ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి ఐత విజయ్‌కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివకుమార్, విజ్ఞాన కేంద్రం నిర్వా హకులు తొలుపునూరిచంద్రశేఖర్, జంపాలఅండాలు, శ్రీనివాస్, జితేందర్, నోముల‌రమేష్, బూడిదభిక్షం, బత్తిని సందీప్, పోగుల ఉపేందర్, ఉయ్యాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

స్మిత సబర్వాల్‌పై ఫిర్యాదు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

వికలాంగులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీనియర్ ఐఏఎస్ అధికారిణి స్మిత సభర్వాల్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ చిట్యాల పోలీస్ స్టేషన్లో మంగళవారం వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేసిన వారిలో వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు తుమ్మల లక్ష్మారెడ్డి, సామ రవీంధర్ రెడ్డి, అంతటి రవీంధర్, మేకల ఆంజన్ కుమార్ గౌడ్, పాకాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కుక్కల, కోతుల బెడద నుండి ప్రజలను రక్షించాలి

నవతెలంగాణ-నూతనకల్

గ్రామాలలో నెలకొన్న కుక్కల, కోతుల బెడద నుండి ప్రజలను రక్షించాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు పేర్ల నాగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఎంపీడీవో సునీత వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాలలో కుక్కలు , కోతులు స్వైర విహారం చేస్తున్నాయని, పిల్లలు, మహిళలు గ్రామాలలోని ప్రజలు బిక్కు బిక్కు మంటూ జీవితాన్ని గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల చిల్పకుంట్ల గ్రామంలోని పోతుగంటి నాగమణి, పోతుగంటి వెంకన్నను దాడి చేసి కరిశాయన్నారు అలాగే పులుసు మల్లయ్య ఇంట్లో కోతులు దాడి చేసి దాచుకున్న బియ్యాన్ని మొత్తం ఆగమాగం చేశాయన్నారు ,నిన్నటికి నిన్న లింగంపల్లి పాఠశాలలో కోతులు జొరబడి బియ్యం ఆగం చేశాయన్నారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర నాయకులు బాణాల వెంకట్ రెడ్డి అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా నాయకులు రామిడి రామిరెడ్డి పిడిఎస్యు కార్యకర్త ఉమేష్, నాయకులు పులుసు మల్లయ్య పులుసు వెంకన్న రమేష్ పాల్గొన్నారు



విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలి

నవతెలంగాణ-మోతె

ప్రభుత్వం విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లచ్చుమల్ల విప్లవరాజు మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థులకు పెండింగ్లో ఉన్న రూ.8214.57 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల 50 వేల ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయాలన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని వినతి

నవతెలంగాణ-నాంపల్లి

మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలనికోరుతూ బీజేవైఎం ఆధ్వర్యంలో మంగళ వారం తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఆ సంఘం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్ ,మండల అధ్యక్షులు దాచేపల్లి నర్సింహా, చిరుమామిళ్ల గిరిబాబు, పోలగోని శ్రీకాంత్, కార్యదర్శి వల్లపు కోటేష్, ప్రధాన కార్యదర్శిలు మేకల శ్రీకాంత్, మరుపాకల శివ గౌడ్, కోరే సైదులు పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-చండూరు

మండలంలోని బంగారుగడ్డ గ్రామానికి చెందిన నలపరాజు చిన్న లింగయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. మంగళవారం సీపీఐ నాయకులు మృతుడు కుటుంబాన్ని పరామర్శించి రూ.22500 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సానీకటజిల్లా కార్యవర్గ సభ్యులు నలపరాజు రామలింగయ్య, కార్యవర్గ సభ్యులు పల్లె యాదయ్య, బంగారిగడ్డ మాజీ సర్పంచ్ బోయపల్లి బిక్షమయ్య, కర్నాటి వెంకటేశం, శాఖ కార్యదర్శి పల్లె నరసింహ, పల్లె శంకరయ్య జక్కలి పరమేశ, పాల్గొన్నారు.



సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

తహశీల్దార్ అమీన్ సింగ్



నవతెలంగాణ-మద్దిరాల

సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ అమీన్ సింగ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలోని విద్యార్థులకు డాక్టర్ నాగేష్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం దోమల వలన సీజనల్ వ్యాధులు ఎక్కువగా ప్రబలే అవకాశం ఉన్నందున విద్యార్థులు అప్రమత్తంగా ఉండి పరిసరాలను పరిశుభ్రతతోపాటు వ్యక్తిగత పరిశుభ్రత ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ బూర, స్పెషల్ ఆఫీసర్ తేజశ్రీ, వైద్య సిబ్బంది, పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు ఉన్నారు.

బ్లడ్‌టెస్ట్ రిపోర్టులు రాక బాధితులు ఆందోళన

నవతెలంగాణ కోదాదరూరల్



పట్టణంలో ని ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త పరీక్ష ఫలితం రాక బాధితులు మంగళవారం ఆందోళన వ్యక్తం చేస్తూ సూపరిడెంట్ దశరధికు ఫిర్యాదు మంగళవారం చేశారు. పట్టణంలోని శ్రీరంగాపురం గ్రామానికి చెందిన శ్రీకాకోళ్ల పరిపూర్ణాచారికి గత మూడు రోజుల నుంచి జ్వరం రావడంతో ఈనెల 22న ఉదయం 9:30 గంటలకు ప్రభుత్వ వైద్యశాలలో రక్త పరీక్ష నమూనా ఇచ్చాడు. రక్త పరీక్ష ఫలితం రాకపోవడంతో మంగళవారం నాడు చరవాణి ద్వారా సమాచారం కూడా రాలేదు. ఫలితం రాకపోవడం ఏంటని వైద్య సిబ్బందిని ప్రశ్నించారు. రక్త పరీక్ష ఫలితాన్ని ఇప్పించాలని సూపరిడెంట్ దశరధకు ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉంటే ఆన్లైన్లో వచ్చిన రిపోర్టు పరిశీలిస్తే మిస్ లేబుల్డ్ శాంపిల్ అని వచ్చిందని బాధితులు తెలుపుతున్నారు. చదువుకున్న వ్యక్తులము మాకె ఇలా జరిగితే సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. దీనిపై సూపరిడెంట్ దశరధ స్పందించి మాట్లాడుతూ దీనికి కారణాలను పరీక్షించి చర్యలు తీసుకుంటామని వారికి మెమోలు కూడా జారీ చేస్తామని తెలిపారు.

పంచాయతీలకు నిధులు విడుదల చేయాలి



- **సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ**

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

గత మార్చి నుండి గ్రామ పంచాయతీల్లో ప్రజల సమస్యల పరిష్కారానికి, మౌలికవసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని, వెంటనే విడుదల చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ డిమాండ్ చేశారు మంగళవారం సీపీఐ(ఎం) అనాజిపురం గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి స్వాతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ ప్రత్యేక అధికారుల పాలన, నిధుల లేమితో గ్రామాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రోడ్లు,డ్రయినేజీ, గడ్డి,గాదం, దోమలు, కోతులు, కుక్కల బెడదలతో ప్రజలు అనేక అవస్థలు ఎదుర్కొంటూ రోగాల పాలవుతున్నారన్నారు.ధీలైట్లు కాలిపోయినా, దోమల మందు పిచికారీ చేయాలన్న, మంచినీళ్ల మోటర్ కాలినా, పైపులైను పగిలిన డబ్బులు లేక పంచాయతీ కార్యదర్శులు అప్పులు చేసి పెట్టాల్సి వస్తుందన్నారు. అనాజిపురం గ్రామంలో పాటిమీద ఇళ్ళ మధ్యలో ఉన్న కాలువమురికి దుర్గంధం కొడుతూ తరచూ ప్రజలు చిన్నపిల్లలు ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు.అవసరం లేని ఆ కాలువను పూడ్చాలన్నారు.అక్కడక్కడ పెండింగ్‌లో ఉన్న అండర్‌గ్రౌండ్ డ్రయినేజీని పూర్తి చేయాలన్నారు.పేదలకు డబుల్‌బెడ్రూం ఇండ్లు మంజూరుచేయాలని కోరారు.గ్రామంలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం గ్రామసభ పెట్టి తగిన నిధులు కేటాయించి గ్రామఅభివృద్ధికి అన్ని విధాల కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండలకార్యదర్శి దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరిమల్లేష్, మండల కమిటీ సభ్యులు గునుగుంట్ల శ్రీనివాస్, గ్రామ కమిటీ కార్యదర్శి అబ్దుల్లాపూరం వెంకటేష్ , సిపిఎం నాయకులు ప్రజలు యండి. జహంగీర్, కడారికృష్ణ, ఐచ్చపతి బాలయ్య, పిట్టల వెంకటేష్ , బొల్లెపల్లి పరమేష్ , మొగిలిపాక సుధాకర్, బొల్లెపల్లి క్రాంతి, సత్యనారాయణ, మావురం నర్సింహ, గౌరమ్మ , సతమ్మ, గోగు ఐలయ్య, యండి. షరీఫ్ పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- **కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

మహిళా సాధికారత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, పొదుపు సంఘాలలోని మహిళలకు ఎంబ్రాయిడింగ్, బేకరీ ఉత్పతులలో శిక్షణ ఇప్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని ఛాంబర్‌లో డీఆర్డీఓ అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. పొదుపు సంఘాలలోని మహిళలకు ప్రస్తుత మార్కెట్ లో డిమాండ్ కి అనుగుణంగా ఉన్న ఎంబ్రాయిడింగ్, బేకరి ఉత్పతులలో మెరుగైన శిక్షణ ఇచ్చి సత్ఫలితాలు వచ్చేలా చూడాలన్నారు. ప్రభుత్వం మహిళ సాధికారత కోసం మహిళ శక్తి పేరుట ప్రభుత్వ కార్యాలయాలలో క్యాంటీన్లు ఏర్పాటుకు కృషి చేస్తుందని తెలిపారు. ఇప్పటివరకు జరిగిన లబ్ధిదారుల ఎంపిక, మైక్రో క్రెడిట్ ప్లాన్ బ్యాంకులో సమర్పించుట వారికి కావలసిన శిక్షణలు జిల్లా సమాఖ్య కార్యాలయంలో నిర్వహించాలని మరియు సుస్థిరంగా మరియు నిరంతరాయంగా వ్యాపారాలు నడపటానికి వారి ఉత్పత్తులకు బ్రాండింగ్ మార్కెటింగ్ పై సిబ్బంది తీసుకుంటున్న చర్యలపై సమావేశంలో చాలా కులం కుశంగా సమీక్ష చేశారు. ఇంకా సంఘాల్లో లేని సభ్యులను కొత్త సంఘాలు వెంటనే చేపించాలని, స్కూల్ యూనిఫామ్ స్టిచ్చింగ్ సెంటర్లను బలోపేతం చేసి



ప్రైవేటు కంపెనీల డ్రెస్సులు కూడా కుట్టించి వారికి ఆదాయాన్ని సమకూర్చే విధంగా చూడాలని ఆదేశించడం జరిగింది.ఈ సమీక్ష సమావేశానికి డిఆర్డిఓ మధుసూదనరాజు, అడిషనల్ డిఆర్‌డిఓ రామ్ సురేష్, డీపీఎంలు ఏపీఎంలు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాసేవలో కార్పొరేట్ సంస్థల భాగస్వామ్యం అవసరం

- **జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి పిలుపు**

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రైవేట్ పాఠశాలలు, ఆసుపత్రులకు దీటుగా సేవలందించే విధంగా తీర్చిదిద్దేందుకు జిల్లాలోని పారిశ్రామికవేత్తలు, రైస్ మిల్లర్లు, ఇతర సంస్థలు, దాతలు ముందుకు రావాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టర్ జిల్లాలోని పారిశ్రామిక సంస్థలు, రైస్ మిల్లర్లు, ఇతర సంస్థలు, అసోసియేషన్ల ప్రతినిధులతో కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, ఇందులో భాగంగానే అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా జిల్లాలోని 936 పాఠశాలల్లో 48 కోట్ల రూపాయలతో పనులు చేపట్టి 40 కోట్ల రూపాయలను ఖర్చుచేసి పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా పేద ప్రజలకు



మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సైతం అనేక చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఈ ప్రయత్నంలో భాగంగా ముందుగా కొన్ని పాఠశాలలను ఎంపిక చేసుకొని ప్రయోగాత్మకంగా కార్పొరేట్ విద్యను, వైద్యాన్ని అందించేందుకు జిల్లా యంత్రాంగం అడుగు ముందుకు వేస్తున్నదన్నారు.ఇందుకు పారిశ్రామిక సంస్థలు, దాతలు ,ఇతర సంస్థలు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ఆగస్టు 15 నాటికి మొదటి విడత కొన్ని ప్రభుత్వ పాఠశాలలు,ఆసుపత్రులలో ప్రయోగాత్మకంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

జిల్లా కలెక్టర్ ప్రతిపాదనకు కొన్ని పారిశ్రామిక సంస్థలు, రైస్ మిల్లర్లు, ఇతర సంస్థల ప్రతినిధులు ముందుకు వచ్చి విద్య, వైద్యం వంటి అతి ముఖ్యమైన రంగాలలో పేద ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేకించి కలెక్టర్ చొరవను ప్రశంసించారు. జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం ఒకరోజు వేతనాన్ని విద్య, వైద్య రంగాలలో కార్పొరేట్ తరహాలో సేవలు అందించేందుకు విరాళంగా ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు జిల్లా గజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు రాజకుమార్, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు లేఖను కలెక్టర్‌కు అందజేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా పరిశ్రమల మేనేజర్ కోటేశ్వరరావు, గృహ నిర్మాణ పీడీ రాజకుమార్, హెట్రో, నాట్కో, ఇండియన్ సిమెంట్స్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ తదితర పారిశ్రామిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

పట్టణంలోని సమస్యలను పరిష్కరించాలి

- **సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ**

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

భువనగిరి పట్టణకేంద్రంలో వార్డులలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని పురపాలక సంఘం కార్యాలయం ముందు 35 వార్డులలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ధర్నా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జూలై 01 నుండి 20 తేది వరకు పట్టణంలోని 35 వార్డులలో పోరుబాట కార్యక్రమంలో భాగంగా వచ్చిన సమస్యలను గుర్తించి పరిష్కరించాలన్నారు.అర్బన్ కాలనీలో డ్రయినేజీ, సీసీరోడ్లు, నీటి సమస్యలను పరిష్కరించాలని, ఇండోర్‌స్టేడియంలో పిచ్చిమొక్కలను తొలగించి గేటు ఏర్పాటు చేయాలన్నారు.బంజారాహిల్స్ లో సీసీరోడ్లు లైట్లు వేయాలన్నారు. హనుమాన్ వాడలో పెద్దమోరి దగ్గర కల్వర్టు నిర్మాణం చేయాలన్నారు.ఎల్లమ్మ గుడి వద్ద హైవే



రోడ్డుకు ఇరువైపులా సర్వీస్‌రోడ్డు నిర్మాణం చేయాలని కోరారు. పట్టణంలో ఉన్న కోతులు, కుక్కల బెడదను నివారించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆపార్టీ పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ,పట్టణ నాయకులు బందెల ఎల్లయ్య, వల్దాస్ అంజయ్య, వనం రాజు, కల్లూరి నాగమణి, ఎనబోయిన లింగం, అప్పలరాములు, పల్లెపాటి జయమ్మ, రియాజ్, తరుణ్, జావేద్, భూలక్ష్మీ లలిత పాల్గొన్నారు.

డిగ్రీ ఫలితాలలో శ్రీ నవభారత్ ప్రభంజనం

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

సోమవారం ప్రకటించిన మహాత్మాగాంధీ యూనివర్సిటీ డిగ్రీ రెగ్యులర్ 6,4,2వ,బ్యాక్‌లాగ్ 5, 4,1వ సెమిస్టర్ ఫలితాలలో స్థానిక శ్రీ నవభారత్ డిగ్రీ,పీజీ కళాశాల విద్యార్థులు ఆరుగురు 10/10 జీపీఏ సాధించి మరోసారి యూనివర్సిటీ స్థాయిలో సత్తా చాటారని ఆ కళాశాల చైర్మెన్ డా.వి.సుకుమార్‌రెడ్డి, ప్రిన్సిపాల్ చిక్క ప్రభాకర్‌గౌడ్ తెలిపారు. కీర్తి దీపి,జానకి వర్షశ్రీ,కడారి నిఖిత,ఒగ్గి కావ్య, జిన్న ప్రశాంతితో పాటుగా 9.5 జీపీఏ 58 పైగా 9.00 జీపీఏ149 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందించింది.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎల్లేష్, అకాడమిక్ కోఆర్డినేటర్ రమేశ్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

సుందరమ్మ చిత్రపటానికి నివాళులు

నవ తెలంగాణ- నకిరేకల్

మండలంలోని మర్రూర్ గ్రామానికి చెందిన నకిరేకంటి దయాకర్ తల్లి నకిరేకంటి సుందరమ్మ దశదినకర్మ సందర్భంగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

30శాతం ఫిట్మెంట్‌తో పీఆర్సీ ప్రకటించాలి

- **టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు**

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్రంలో ఉన్న ఉపాధ్యాయ ఉద్యోగులకు 30శాతం ఫిట్మెంట్‌తో పీఆర్సి ప్రకటించాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు డిమాండ్ చేశారు.టీఎస్ యుటిఎఫ్ సభ్యత్వ క్యాంపెయిన్‌లో భాగంగా మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాయ్స్ హై స్కూల్ లో నిర్వహించిన క్యాంపెయిన్ లో ఆయన మాట్లాడారు.అదేవిధంగా పెండింగ్ లో ఉన్న నాలుగు డీఏ లు వెంటనే చెల్లించాలన్నారు. అన్ని పాఠశాలలో స్కావెంజర్లు ,స్వీపర్లను వెంటనే నియమించాలని కోరారు.మధ్యాహ్న భోజనంలో గుడ్లను ప్రభుత్వమే సప్లై చేయాలని,మధ్యాహ్న భోజన ఏజెన్సీ హనిరోరియం పెంచాలని పేర్కొన్నారు. 2024-25 సంవత్సరానికి స్కూల్ గ్రాంట్స్ ను విడుదల చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ క్యాంపెన్ లో జిల్లా కార్యదర్శిలు సిహెచ్ వీరారెడ్డి, వెలుగు రమేష్, ఆడమ్, సూర్యాపేట మండల ప్రధాన కార్యదర్శి ఆనంద్, జి నరసయ్య, చందులాల్ పాల్గొన్నారు.

సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ -కేతపల్లి

అధికారులు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల స్పెషల్ ఆఫీసర్ డి.నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది,పంచాయతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా శానిటాషన్ చేయాలని నీటి నిల్వ ప్రాంతాలలో ఆయిల్ బాల్స్, బ్లీచింగ్ వేయడం , ఫాగింగ్ చేయడం,నీటి లీకేజ్ లను మూసివేయాలని పరిశుభ్రమైన త్రాగు నీటిని అందించాలని సూచించారు, వనమహోత్సవం లో భాగంగా మండలం టార్గెట్ ప్రకారం మొక్కలు నాటి ,పాదులు సక్రమంగా చేసి వూత కర్ర సహాయంగా పెట్టి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని చెప్పారు., పాఠశాలలో విద్య , ప్రభుత్వ ఆసుపత్రి లో వైద్య సదుపాయాలు ,రక్త పరీక్షలు అన్ని రకాల పరీక్షలు ముఖ్యంగా గర్భిణీ లకు, బాలింతలకు సక్రమంగా చేయాలని, ప్రభుత్వ కార్యాలయంలో పరిశుభ్రంగా ఉండాలని , అందరు సిబ్బంది విధులకు సక్రమంగా హాజరు కావాలని ఆదేశించినారు. ప్రభుత్వ రుణ మాఫీ వివరాలు అగ్రికల్చర్ అధికారితో సమీక్ష నిర్వహించారు. అనంతరం అధికారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బి.శ్రీనివాసరావు, ఏఓ పురుషోత్తం, ఎంపీఓ నాగలక్ష్మి, సూపరింటెండెంట్ భవాని, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం పీఆర్‌టీయూతోనే సాధ్యం

- **రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి**

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఉపాధ్యాయుల హక్కులు, సంక్షేమం కోసం అనేక జీవో లు తెచ్చిన ఘనత పీఆర్‌టీయూకే దక్కుతుందని రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి అన్నారు. మంగళ వారం మిర్యాలగూడ లోని బకల్ వాడి ఉన్నత పాఠశాల, తుంగపాడ్ ఆదర్శ పాఠశాల లో సభ్యత్వ నమోదు కార్యక్రమంను ప్రారంభించారు. ఇటీవల జరిగిన ప్రమోషన్ లు ట్రాన్స్‌ఫర్‌లను ప్రభుత్వం ను ఒప్పించి ఇప్పించడం లో కీలక పాత్ర సంఘం పోషించినట్లు తెలిపారు.మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ మాట్లాడుతూ గతంలో మెరుగైన పీఆర్సీ సాధించడం లో సంఘం పాత్ర ఉపాధ్యాయలోకానికి తెలుసని, మున్ముందు కూడా మంచి పీఆర్సి ని,పెండింగ్ డీఏ లను సాధించుటకు కృషి చేస్తామని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు బిక్షం గౌడ్, నర్సింహా రెడ్డి లు మాట్లాడుతూ సంఘం చేసిన సేవలను దృష్టిలో పెట్టుకొని సంఘాన్ని బలోపేతం దిశగా సభ్యులు సభ్యత్వం లో చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మేకల జానారెడ్డి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు యాదగిరి రెడ్డి, సుదర్శన్ రెడ్డి, దామోదర్ రెడ్డి పట్టణ, గ్రామీణ అధ్యక్షులు రాంరెడ్డి, వెంకట్ రెడ్డి,రమేష్ వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.



ఘనంగా ఎంపీ చామల జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్, జిల్లా నాయకులు సుంకరి జనార్దన్, మూల అశోక్ రెడ్డి, నాయకులు నియోజకవర్గ మీడియా ఇన్చార్జి కందుకూరి లక్ష్మయ్య, పిఎసిఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, నాయకులు పాలకుర్తి రాజయ్య,ధరావత్ జిమ్మిలాల్,దాచేపల్లి వెంకన్న, దానియేలు,పత్తేపురం సుధాకర్, ఎల్సోజు నవీన్, కిషట్ట నాయక్, రాములు నాయక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

మద్దిరాల : ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమలు ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా జనరల్ సెక్రెటరీ బొబ్బిలి వెంకన్న మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి సురేష్ మద్దిరాల మండలం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఉబ్బని రఘుపతి పాక అమృతమల్లు మండల సేవాదళ్ అధ్యక్షులు వళ్లపు రమేష్ యాదవ్ మండల గ్రామ శాఖల అధ్యక్షులు నలమాస ఉపేందర్ యేలేటి శ్యామ్ రెడ్డి మండల నాయకులు మద్దెల భిక్షపతి, మాజీ ఎంపీటీసీ యేలేటి మల్లారెడ్డి ధగ్గుల మల్లయ్య యాదవ్ మండల కాంగ్రెస్ నాయకులు శ్రీను పాల్గొన్నారు.

స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి

నవతెలంగాణ-వలిగొండ రూరల్

స్థానికంగా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని, గ్రామీణ లింకురోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు.మంగళవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో సుంకిశాల గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.అనంతరం అందుబాటులో ఉన్న కారోబార్‌కు, వలిగొండలోని గ్రామపంచాయతీ కార్యదర్శికి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుంకిశాల నుండి గ్యాస్ కంపెనీ వరకు గుంతలమయమైన బీటీరోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సుంకిశాల నుండి వెల్వర్తి వరకు అధ్వానమైన బీటీ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని, సుంకిశాల నుండి కేర్చిపల్లి వరకు గుంతల మయమైన మట్టి రోడ్డును మెటల్ రోడ్డుగా మార్చాలని డిమాండ్ చేశారు. వలిగొండలోని బస్టాండ్ నుండి రైల్వే స్టేషన్ వరకు గల రోడ్డును సీసీరోడ్డుగా మార్చాలని డిమాండ్ చేశారు. వలిగొండలోని సాయినగర్‌కాలనీకి వెళ్లే మూసి కాలువపై సైడ్‌గోడలను నిర్మించాలన్నారు.50 మీటర్ల దూరంలో ధ్వంసమైన అండర్‌గ్రౌండ్‌డ్రయినేజీ పునర్నిర్మాణం చేయాలని వలిగొండ పోస్ట్ ఆఫీస్ వద్ద అసంపూర్తిగా మిగిలిపోయిన డ్రయినేజీని పూర్తి చేయాలన్నారు.పాత ఎమ్మార్వో ఆఫీస్ ఏరియాలో ఇరుకుగా ఉన్న మురుగు కాలువను వెడల్పు చేయాలని, మల్లెపల్లిలో రోడ్డుపై ప్రవహిస్తున్న మురికి నీటిని రాకుండా తక్షణ చర్యలు చేపట్టాలని, రోడ్డుపై ఏర్పడిన గుంతలు పూడ్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిఎస్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, సిపిఎం మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య, వలిగొండ పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, సుంకి శాల కార్యదర్శి గూడూరు వెంకట నరసింహారెడ్డి,నాయకులు వేముల లక్ష్మయ్య, మంగ బాలయ్య,ధ్యానబోయిన యాదగిరి,ఎండి షాహిద్, పబ్బతిగాని సత్తయ్య, పోలపల్లి పెద్దస్వామి,కాటపల్లి వెంకటేశం,నారకట్పల్లి ఎల్లయ్య,మొగిలిపాక యాదయ్య, మొగిలిపాక స్వామి,చంద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- **సీఐటీయూ రాష్ట్ర కోశాధికారివంగూరు రాములు**

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

మిషన్ భగీరథ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరురాములు,యాదాద్రిభువనగిరి జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం ప్రజావాణిలో భాగంగా ప్రణాళిక సంఘం చైర్మెన్ చిన్నారెడ్డి,ప్రజావాణి ఇన్‌చార్జి కమిషనర్ దివ్యకు సీఐటీయూ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీతో కల్సి ప్రజాభవన్,హైదరాబాద్‌లో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మిషన్ భగీరథ కార్మికుల కనీస వేతనాలు అమలు కావడం లేదని 10 ,080 రూపాయలు మాత్రమే ఇస్తున్నారన్నారు.విమర్శించారు. రాత్రివేళల్లో పనులు కొనసాగిస్తున్నందున కనీసం టార్చిలైట్ కూడా ఇవ్వడం లేదని, సేఫ్టీమెజర్స్ ఇవ్వాలని కోరారు.స్పందించిన ప్రజావాణి ఇన్‌చార్జి కమిషనర్ దివ్య కనీస వేతనం,ఇతర సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తామని ఇచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సీహెచ్ శ్రీను ,జిల్లా ఉపాధ్యక్షులు ఊగ్గి బాలరాజు,కుమారస్వామి,సంపత్,రాజు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలని వినతి

నవతెలంగాణ -శాలిగౌరారం

మండలంలోని చిత్తలూరు గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు దాసరి దేవచిత్తం కోరారు. మంగళవారం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చేపూరి నారాయణ గిరిగాని మల్లయ్య అల్లే రాములు సింగిల్ విండో డైరెక్టర్ గిరిగాన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

24 నుండి 26వరకు భూగర్భ జలాల అన్వేషణపై శిక్షణ

నవతెలంగాణ- నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం జియాలజీ , సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్ సంయుక్త ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా భూగర్భ జలాల మూలాలు సుస్థిరత మరియు నిర్వహణపై జియాలజి విద్యార్థులకు ఈ నెల 24, 25, 26 తేదీల్లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్ శాస్త్రవేత్త డా. ఎస్ఎస్.విఠల్ , జియాలజీ శాఖ అధిపతి డా మధుసూదన్ రెడ్డి తెలిపారు. మంగళవారం యూనివర్సిటీలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సైన్స్ కళాశాల వేదికగా జరగనున్న కార్యక్రమంలో తెలంగాణ భూగర్భ జలాలు, హైడ్రోజియాలజీ ప్రాథమిక అంశాలు, వర్షపాతం, భూగర్భ జలాల పరిశీలన మరియు అంచనా, మ్యాపింగ్ టెస్ట్ ద్వారా పరిశీలన, ఫ్లోరోసిస్, భూగర్భ జలాల చట్టాలు, కఠిన శిలల్లో భూగర్భ జలాలు , సుస్థిరత అంశాలపై విద్యార్థులకు పరిశోధకులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్ రీజినల్ డైరెక్టర్ శ్రీ జి కృష్ణమూర్తి హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్, ఆచార్య అల్వాల రవి మాట్లాడుతూ రాబోవు రోజుల్లో జలశక్తి మంత్రిత్వ శాఖ సహకారంతో దీర్ఘకాలిక ప్రణాళికతో మరిన్ని కార్యక్రమాలు రూపకల్పన చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రౌండ్ వాటర్ బోర్డ్ సైంటిస్ట్ డా ఎస్ ఎస్ విఠల్, పి.యాదయ్య , సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా. ప్రేమ్సాగర్ జియాలజీ శాఖ ప్రతినిధులు డా.మధుసూదన్ రెడ్డి, డా.ఆంజనేయులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

నవ తెలంగాణ -నార్కట్ పల్లి

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు పెండింగ్ ప్రాజెక్టులకు తెలంగాణ విభజన చట్టంలోని అంశాల పరిష్కారానికి ఈ లిబడ్జెట్లో ఎలాంటి నిధులు కేటాయించకపోవడం కేంద్ర ప్రభుత్వ పక్షపాత వైఖరికి నిదర్శనమని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు మంగళవారం మండలకేంద్రంలో ఆ పార్టీ మండల కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర తెలంగాణ విభజన చట్టంలో పేర్కొన్న బయ్యారం రైల్వే కోచ్ ఫ్యాక్టరీ , పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదాను కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో ఇవ్వకపోవడం తెలంగాణ పట్ల కేంద్రం కపట ప్రేమ అని అన్నారు. ఆంధ్రకు పోలవరం ప్రాజెక్టు జాతీయ గురించి తెలంగాణకు ఏ ఒక్క ప్రాజెక్టు కూడా జాతీయ మోదా ఇవ్వకపోవడం కేంద్ర ప్రభుత్వంమొండి వైఖరికి నిదర్శమన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీజిల్లా సహాయ కార్యదర్శి లోడింగ్ శ్రావణ్ కుమార్ మండల కార్యదర్శి పెండ్యాల శంకర్ అనంతరెడ్డి లక్ష్మయ్య మల్లారెడ్డి సైదులు పాల్గొన్నారు.

రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి నుండి తుర్కపల్లి మీదుగా జగదేవ్‌పూర్ వరకు రోడ్లు అధ్వానంగా తయారయ్యాయని, వెంటనే ఆర్ అండ్‌బీఆధ్వర్యంలో రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు భూక్యా సంతోష్‌నాయక్ డిమాండ్ చేశారు.మంగళవారం తుర్కపల్లి మండలం సంధ్యతండా గ్రామం వద్ద ఉన్న ప్రమాదకరంగా ఏర్పడ్డ పెద్దపెద్ద గుంతలను యువకులు మట్టితో పూడ్చివేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రి వేళలో గుంతలు కనబడక వాహనదారులు రైతులు ప్రమాదాన్ని గురవుతున్నారని తెలిపారు. ఈ విషయాన్ని యువకులకు చెప్పడంతో యువకులు స్పందించి గుంతలు పూడ్చడానికి సహకరించాలని వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరేష్‌నాయక్,బిచ్చునాయక్, గణేష్‌నాయక్, శేఖర్‌నాయక్, అరవింద్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

చేయి ఎముక విరిగి అవస్థ పడుతున్న విద్యార్థి

- పట్టించుకోని ప్రిన్సిపాల్, సిబ్బంది



నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి మోటే వినయ్ చేయి ఎముక విరగగా ప్రిన్సిపల్‌తో పాటు ఇతరులు కూడా పట్టించుకోలేదని వినయ్ తండ్రి గోవిందు ఆరోపించారు.మంగళవారం ఆయన విలేకర్లకు వివరాలు వివరించారు.గత నెల 29వ తేదీన వినయ్ కిందపడగా ఎడమచేయి ఎముక విరిగింది.కానీ తరగతి ఉపాధ్యాయుడు, సంబంధిత హెల్త్ ఇన్‌చార్జి నిర్లక్ష్యం సమాధానంతో మరిసటి రోజు విద్యార్థికి జ్వరం రావడం,చేయి ఉబ్బడంతో భయాందోళనకు గురై ఇంటర్ విద్యార్థి సహకారంతో తనకు ఫోన్ చేశాడు. దీంతో తానొచ్చి ప్రిన్సిపాల్‌ను అడగగా నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

సూపరింటెండెంట్‌కు సన్మానం

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండల పరిషత్‌కు ఇటీవల జరిగిన బదిలీలో తుర్కపల్లి నుండి రాజపేటకు సూపరింటెండెంట్‌గా వచ్చి ఎ.ఇన్నారెడ్డిని ఎంఈఎఫ్ జిల్లా ఇన్‌చార్జి ఇంజ మహేష్ మాదిగ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ఖలీల్, జూనియర్‌అసిస్టెంట్ అంకూరి విజయ్‌కుమార్, ఎంఎస్‌ఎఫ్ జిల్లా నాయకులు మందభాను, టైపిస్టులు గణేష్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

తుమ్మలనర్సయ్య విగ్రహం ఏర్పాటుకు విరాళం

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని అరూరుకు చెందిన స్థానిక మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచి స్వర్గీయ తుమ్మల నర్సయ్య విగ్రహ స్థాపన కోసం అదే గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త సీఎన్‌రెడ్డి రూ.52,116 రూపాయలు విరాళం ఆయన అభిమానులకు మంగళవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో బండారు నర్సింహారెడ్డి, పొలపాక చెమెయ్య, పోలపాక చంద్రయ్య, ఆవుల స్వామి, బండి రవికుమార్, చిలకమర్రి కనకచారి, ఆవుల సత్యనారాయణ, ఆవుల అంజయ్య, బత్తిని వెంకటేశం ,ఎలిమినేటి సంతోష్, పిట్టల సుధాకర్, దేవనక వీరేందర్, భోగారం రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

ఫొటోఎక్స్పో పోస్టరావిష్కరణ

నవతెలంగాణ-మోత్కూరు

హైదరాబాదులోని ఎల్బీనగర్ కేబీఆర్ కన్వెన్షన్‌లో ఈనెల 26,27, 28వ తేదీల్లో జరగబోయే ఫొటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణను మంగళవారం ఫొటో, వీడియో యూనియన్ జిల్లా అధ్యక్షుడు, భీమిడి మాధవరెడ్డి,జిల్లా గౌరవ అధ్యక్షుడు అప్పలరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి దిడ్డికాడి రాము, భువనగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి మాటూరి నరసింహ,మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ఫొటో మరియు వీడియోగ్రాఫర్స్ మిత్రులతో కలిసి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఫొటో, వీడియోగ్రాఫర్ యూనియన్ అధ్యక్షుడు చీమల వీరస్వామి యాదవ్, మాజీ అధ్యక్షుడు గుండు శ్రీను, చేపూరిఅనిల్, జిక్కి, కూరెళ్లవిష్ణు, పందుల ప్రవీణ్, ఎండి అస్లాం, ఎడ్ల శ్రీకాంత్, పెండెం మహేష్, కూరెళ్ల రాజశేఖర్,ఎండి జెలాల్,పులకరం వేణు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ

నవతెలంగాణ-భువనగిరి

స్థానిక ఎంఎస్‌ఆర్‌గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో మైనార్టీల డెవలప్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రాష్ట్ర గ్రంథాలయాల చైర్మెన్ డాక్టర్ మహ్మద్ రియాజ్ విద్యాసామగ్రి, స్కూల్‌బ్యాగులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంతో చదివి తమ భవిష్యత్‌ను ఉజ్వలంగా మార్చుకోవాలని సూచించారు చదువు ద్వారానే నిజమైన అభివృద్ధి సాధ్యమని, ఆడపిల్లలు ఇంటికే పరిమితం కాకుండా ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. విద్యార్థులకు విద్యా సామగ్రి అందిస్తున్న కమిటీని వారు అభినందించారు. మొత్తం 350 మంది విద్యార్థులకు ఎడ్యుకేషనల్ కిట్‌లను అందించారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షుడు అబ్దుల్ హఫీజ్ వసీం, పురపాలక సంఘం చైర్మెన్ పోతం శెట్టి వెంకటేష్,సయ్యద్ జావేద్‌ఖాద్రి, రఫీ,కాంగ్రెస్ నాయకులు అతర్, మజర్, అవైస్‌చిస్తీ, సర్వర్, అబ్దుల్ ఘని, జంషీద్ పాల్గొన్నారు.

బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రానున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి 30 శాతం అధిక నిధులు కేటాయించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర కోశాధికారి మహేష్ డిమాండ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆలేరు మండల కేంద్రంలో ఆ సంఘం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో విద్యారంగానికి బడ్జెట్30 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.పెండింగ్ స్కాలర్‌షిప్‌లు,ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలన్నారు.ఈ సమావేశంలో మధు, ప్రవీణ్,నాని, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

'కక్ష సాధింపులు మానుకోవాలి'

నవతెలంగాణ-రాజాపేట

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రజలను గౌరవించాలని, కక్ష సాధింపులు మానుకోవాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు సట్టు తిరుమలేష్ తెలిపారు.మంగళవారం రాజపేటలోని అతిథిగృహంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య బీఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలను ఖండించారు. సీఎం రేవంత్ రెడ్డి మెప్పుకోసం మంత్రి పదవి కోసం వాళ్ళ దృష్టిలో పడడానికి బీఆర్‌ఎస్ పార్టీలో పెద్దవారిని విమర్శిస్తే మంత్రి పదవి వస్తుందని మాటల్లో తాపత్రయం అర్థమైందన్నారు.బీర్ల ఐలయ్య ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అయిన తర్వాత పూర్తిగా కక్ష సాధింపు రాజకీయాలకు తిరలేపారన్నారు. ప్రజలు ఇచ్చిన గౌరవప్రదమైన రాజ్యాంగబద్ధమైన పదవిని అప్పజెప్పితే దాన్ని పూర్తిగా రియల్ ఎస్టేట్ వ్యాపారం లాగా మార్చుతున్నారన్నారు. ఉద్యమ నాయకురాలు గొంగిడి సునీత మహేందర్‌రెడ్డిపై విమర్శలు చేస్తుండడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసి చామకూర గోపాల్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మెన్ చింతలపూడి భాస్కర్ రెడ్డి, మదర్‌డెయిరీ డైరెక్టర్ చింతలపూడి వెంకట్‌రాంరెడ్డి, మండల సెక్రెటరీ జనరల్ సందిల



భాస్కర్‌గౌడ్, యువజన విభాగంఅధ్యక్షులు పల్లె సంతోష్‌గౌడ్, మాజీ ప్రజాప్రతినిధుల ఫోరం అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్యగౌడ్, తాజా మాజీ సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్‌రెడ్డి, ఎర్ర గోకుల జస్వంత్ కటకం వెంకటేష్, రాజపేట పట్టణ అధ్యక్షులు బెడిదవీరేశం, అంకతిసుదర్శన్, నాగిర్తి గోపి, చంద్రయ్యమోత్కుపల్లి బాలకృష్ణ, బూర్గు నర్సిరెడ్డి, కటకంస్వామి, తదితరులు పాల్గొన్నారు.



చేవెళ్ల దళిత డిక్లరేషన్‌పై బడ్జెట్ సమావేశాల్లో స్పష్టత ఇవ్వాలి

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

చేవెళ్ల దళిత డిక్లరేషన్‌పై బడ్జెట్ సమావేశాల్లో స్పష్టత ఇవ్వాలని, ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక ప్రగతినిధి సమగ్రంగా అమలు చేయాలని దళిత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు బట్టు రామచంద్రయ్య, ప్రజా పర్యవేక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ సురుపంగ శివలింగం మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ప్రకటన విడదుల చేసిన వారిలో కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు అన్నంపట్ల కృష్ణ, విజిలెన్స్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్, జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ, ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుతాడి సురేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ ఉన్నారు.



ఎల్‌ఓసీ చెక్కు అందజేత

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి/భువనగిరికలెక్టరేట్

పోచంపల్లి పట్టణకేంద్రంలోని ముక్తాపూర్ గ్రామానికి చెందిన భాగ్యలక్ష్మి అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా ఆమెకు మంజూరైన రూ.2.50లక్షల మంగళవారం హైదరాబాదులోని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి లబ్ధిదారుల కుటుంబాలకు అందజేశారు. అందజేసిన వారిలో పోచంపల్లి మండలం జలాల్ పూర్ గ్రామానికి చెందిన నందినికి రూ.1.50లక్షల ఎల్‌ఓసీ, భువనగిరి పట్టణానికి చెందిన దోనకొండ గణేష్‌కు రూ.2.50లక్షల ఎల్‌ఓసీ చెక్కును అందజేశారు.

స్మితసబర్వాల్‌పై చర్య తీసుకోవాలి

నవతెలంగాణ-భువనగిరి

శవికలాంగులకు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను రద్దు చేయాలని ప్రకటించే హక్కు ఐఏఎస్ అధికారి స్మిత సబర్వాల్ కు ఎక్కడిదని, వికలాంగులను కించపరిచే విధంగా ట్విట్టర్లో పోస్ట్ పెట్టిన స్మిత సబర్వాల్‌పై చర్య తీసుకోవాలని ఎన్‌పీఆర్డీ జిల్లా అధ్యక్షుడు స్వరూపంగా ప్రకాష్ డిమాండ్ చేశారు. మంగళవారం భువనగిరి పట్టణంలో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో మాట్లాడారు.అనంతరం భువనగిరి పట్టణ పోలీస్‌స్టేషన్‌లో స్మిత సబర్వాల్‌పై ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కన్వీనర్ కొత్త లలిత,జిల్లా నాయకులు పాక వెంకటేష్‌యాదవ్, పల్లెపాటి జహంగీర్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-ఆత్మకూరుఎం

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ కృష్ణయ్య అన్నారు. మంగళవారం రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆదేశాను సారాంశం మండలంలోని కొరటికల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైబర్‌నేరాలు, మూఢనమ్మకాలపై విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారుఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని చెప్పారు. యువత గంజాయి, డ్రగ్స్, మాదక ద్రవ్యాలకు దూరంగా వుండాలన్నారు. సోషల్ మీడియాకు విద్యార్థులు దూరంగా ఉండాలి, పాఠశాలలకు వచ్చి వెళ్లే క్రమంలో గుర్తు తెలియని వ్యక్తుల పట్ల విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి.వెంకన్న, ఉపాధ్యాయులు సిహెచ్.స్వామి, శ్రీనివాసచారి, వరప్రసాద్,పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : సైబర్‌నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ రాఘవేందర్‌గౌడ్ అన్నారు.మంగళవారం మండలంలోని సోలిపేట గ్రామంలో గల ఇమ్మానియేల్ బిజినెస్ కళాశాలలో అవగాహనా కార్యక్రమంలో మాట్లాడారు.సైబర్‌నేరాలపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలని రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు.యువత గంజాయి, డ్రగ్స్, మాదక ద్రావ్యాలకు దూరంగా వుండాలన్నారు.తల్లిదండ్రులు బాల్య వివాహాలు చేస్తే చట్ట రీత్యానేరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్,ఏఎస్ఐ దేవేందర్,కానిస్టేబుల్ సోమేష్‌కుమార్,విద్యార్థులు,సిబ్బంది పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి రూ.20 వేల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండలం దూదివెంకటాపురం గ్రామానికి చెందిన చామకూర వెంకన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.మృతుని కుటుంబానికి మంగళవారం మాజీ ఎంపీపీ ఊకంటిఅరుణబుచ్చిరెడ్డి రూ.20వేల రూపాయల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వస్పరినర్సయ్య,గుల్లెన ఐలయ్య, పాల్గొన్నారు.

స్మిత సబర్వాల్‌పై పోలీసులకు ఫిర్యాదు

నవతెలంగాణ-రామన్నపేట

వికలాంగులను కించపరిచే విధంగా ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టిన ఐఏఎస్ స్మిత సబర్వాల్‌పై చర్య తీసుకోవాలని కోరుతూ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎన్‌పీఆర్డీ ఆధ్వర్యంలో మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శిగా పని చేస్తున్న సీనియర్ ఐఏఎస్ అధికారి స్మిత సబర్వాల్‌కు వికలాంగులకు రిజర్వేషన్లు అక్కరలేదని చెప్పడం బాధాకరమన్నారు.2016 ఆర్‌పి డబ్ల్యూడి చట్టం సెక్షన్ 92(ఏ),(బి),(ఈ) ప్రకారం కేసు నమోదు చేయాలని కఠినంగా శిక్షించాలని ఆయన కూడా. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షులు బలుగూరి అంజనేయులు, మండల కార్యదర్శి గిరికల లింగస్వామి, పలసం పరుశరామ్, మారపల్లి కృష్ణ, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.